

# విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేయండి

- డైరెక్టర్లకు కావాల్సినంత స్వేచ్ఛనిస్తాం, ప్రభుత్వ ఆశయాలు నెరవేర్చండి
- విద్యుత్ ఒప్పందాల అమలుపై రోజువారి సమీక్షలు చేయండి
- జెన్ కో అధికారులు, డైరెక్టర్ల సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 27:** రాబోయే 5, పది సంవత్సరాలకు రాష్ట్రంలో ఏర్పడనున్న విద్యుత్తు డిమాండ్ అందుకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం సాయంత్రం ప్రజాభవన్లో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు, జెన్కో డైరెక్టర్లతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. 2023లో మార్చిలో వచ్చిన 15,497 మెగావాట్ల పీక్ డిమాండ్, 2025 మార్చిలో వచ్చిన 17,162 మెగావాట్ల పీక్ డిమాండ్ ను దృష్టిలో పెట్టుకొని 2029-30 నాటికి ఎంత మేరకు డిమాండ్ పెరుగుతుంది, అదే పద్ధతిలో 2030-35, 2047 సంవత్సరాలకు ఏర్పడే విద్యుత్తు డిమాండ్ అందుకు అనుగుణంగా వివిధ మార్గాల్లో విద్యుత్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలపై ప్రణాళికలను సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. వీటితోపాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఫ్యూచర్ సిటీ, మూసి పునర్జీవనం, పెరుగుతున్న పరిశ్రమలు, వ్యవసాయ వినియోగం, మారిన జీవన ప్రమాణాలకు అనుగుణంగా పెరగనున్న విద్యుత్ వినియోగం వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తు అంచనాలు రూపొందించాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు.

రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని

రాష్ట్రంలో సుమారు 30 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల పాటు ఉచిత విద్యుత్ ను అందిస్తుంది ఇ 0దుకు గాను ఆర్థిక శాఖ ద్వారా విద్యుత్ సంస్థలకు సంవత్సరానికి 12,500 కోట్లు చెల్లింపులు జరుగుతున్నాయి అన్నారు. నిరుపేదలకు ఆర్థిక చేయూతను అందించేందుకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం ప్రస్తుతం వీటి విలువ2 వేల కోట్ల వరకు ఉంది అది భవిష్యత్తులో పెరిగి మూడు వేల కోట్ల వరకు చేరుకునే అవకాశం ఉంది మొత్తంగా ఉచిత విద్యుత్ పథకాలకు భవిష్యత్తులో 17 వేల కోట్ల వరకు ఆర్థిక శాఖ నుంచి విద్యుత్ శాఖకు చెల్లించాల్సిన పరిస్థితి ఉంటుందని వివరించారు. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని గ్రీన్ ఎనర్జీని పెద ఎత్తున ఉత్పత్తి చేసేందుకు ప్రణాళికలు చేసుకుని వేగంగా కార్యాచరణ చేపట్టాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. గిరిజనులు తలెత్తుకొని బతికేలా ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని ప్రభుత్వం తీసుకు వచ్చింది ఈ పథకం ద్వారా 6.70 లక్షల ఎకరాలను సాగులోకి తీసుకురానున్నాం, మొత్తం సోలార్ పంపు సెట్లు వినియోగిస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.

2030-31, 2035 నాటికి థర్మల్ విద్యుత్తు కు ఉండే డిమాండ్ దృష్టిలో పెట్టుకొని

50 సంవత్సరాల క్రితం నిర్మించిన రామగుండం, కేటీపీఎస్ థర్మల్ పవర్ స్టేషన్ల స్థానంలో కొత్తవి నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.

కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ ఏర్పాటుచేసి 50 సంవత్సరాలు పూర్తి కావడంతో 2019 లోనే మూసి వేసాం. అక్కడ 500 ఎకరాల స్థలం, బొగ్గు అందుబాటులో ఉన్న నేపథ్యంలో ఎనిమిది వందల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి అక్కడ అవకాశం ఉందని డిప్యూటీ సీఎం సూచించారు. 62.5 మెగావాట్ల సామర్థ్యంతో నిజాం కాలంలో ఏర్పాటుచేసిన రామగుండం థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కాలం చెల్లిపోవడంతో మూసి వేసాం. అక్కడే 800 మెగావాట్ల సామర్థ్యంతో థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు.

జెన్కో ఆధ్వర్యంలో థర్మల్ పవర్ స్టేషన్లు ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్న నేపథ్యంలో డైరెక్టర్లు అందుకు తగిన విధంగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకుని రావాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.

అందరి దృష్టి ప్రస్తుతం తెలంగాణ రెడ్ కో పైనే ఉంది, తెలంగాణ రెడ్ కో దేశానికి రోల్ మోడల్ గా నిలవాలని డిప్యూటీ సీఎం సమావేశంలో ఆకాంక్షించారు. ప్రభుత్వ అంచనాలకు అనుగుణంగా పనిచేసేందుకు రెడ్కోకు కావలసిన సిబ్బంది, ఏ స్థాయి సిబ్బంది కావాలో సవివరంగా ఓ నివేదిక సమర్పించాలని ప్రభుత్వం నుంచి పూర్తిస్థాయి మద్దతు రెడ్ కో కు ఉంటుందని సమావేశంలో డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు.

డైరెక్టర్లు అందరికీ కావలసినంత స్వేచ్ఛను ఇస్తున్నాం, ప్రభుత్వం ఆశిస్తున్న లక్ష్యాలను పూర్తి చేయండి, విద్యుత్ శాఖ అభివృద్ధికి కావాల్సిన ఆలోచనలు చేయండని డిప్యూటీ సీఎం కొత్తగా నియామకమైన డైరెక్టర్లను కోరారు. దావోస్లో, హైదరాబాదులో, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలతో చేసుకున్న విద్యుత్ ఉత్పత్తి ఒప్పందలపై రోజువారి సమీక్ష చేయాలని డిప్యూటీ సీఎం ఉన్నతాధికారులను ఆదేశించారు.

గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల గృహాలపై సోలార్ పవర్ ప్యానల్స్ ఏర్పాటు చేసి ఆయా వర్గాలకు ఆదాయంతో పాటు, సోలార్ విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన ప్రణాళికలను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఫ్లోటింగ్ సోలార్ ద్వారా విద్యుత్ ఉత్పత్తికి నీటిపారుదల శాఖ, జెన్కో రెండు శాఖలను సమన్వయం చేసుకునేందుకు ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. సమావేశంలో విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ట్రాన్స్కో సీఎం డి కృష్ణ భాస్కర్, జెన్కో సి.ఎం.డి హరీష్, రెడ్కో వీ సి ఎం డిఅనిలా తదితరులు పాల్గొన్నారు




నవభూమి

హైదరాబాద్

28 జూన్,2025 శనివారం పేజీలు:14

www.epaper.navabhoomi.in




# పీజేఆర్ ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు

- పరిశీలించిన పీఏసీ చైర్మన్ గాంధీ, గ్రేటర్ కమిషనర్ ఆర్వీ కర్ణన్, జడ్సీ హేమంత్ భోర?డే






**శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూన్ 27:** గచ్చిబౌలిలో నిర్మించిన పీజేఆర్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, గ్రేటర్ కమీషనర్ ఆర్వీ కర్ణన్, శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ హేమంత్ భోర?డే శు క్రవారం సాయంత్రం పరిశీలించారు. గచ్చిబౌలి ఔటర్ రిగ్ రోడ్డు జంక్షన్ నుండి శిల్ప లేఔట్ స్టేజ్-2, కొండాపూర్ వైపు రూ.446.13 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన 6 వరుసల బై డైరెక్షనల్ ఫ్లై ఓవర్ కు సీఎల్పీ మాజీ లీడర్, మాజీ మంత్రి దివంగత పి.జనార్ధన్ రెడ్డి ఫ్లైఓవర్ గా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నామకరణం చేసిన విషయం తెలిసిందే. శనివారం మధ్యాహ్నం 3.00 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం కానుంది. ఈ ఫ్లై ఓవర్ కి పిజెఆర్ పేరు పెట్టడం గొప్ప విషయం అని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్య వాదాలు తెలియచేస్తున్నానని ఎమ్మెల్యే గాంధీ చెప్పారు. ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం వలన ఔటర్ రింగ్ రోడ్‌కు కనెక్టివిటీని మెరుగుపర్చడమే కాకుండా గచ్చిబౌలి జంక్షన్‌లో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం (ఎస్ఆర్‌డీపీ)లో భాగంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శిల్పా లేఔట్ ఫ్లై ఓవర్ 816 మీటర్ల పొడవు, 24 మీటర్ల వెడల్పుతో నిర్మాణం పూర్తయిందని తెలియచేసారు. పిజెఆర్ ఫ్లైఓవర్ వలన గచ్చిబౌలి జంక్షన్ వద్ద రద్దీ తగ్గుతుందని, హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ మధ్య మంచి వారధిగా నిలుస్తుందని, ఐటి హబ్, హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ఐటి ప్రాంతాలకు సులువుగా చేరుకోవడానికి వీలు కలుగుతుందని పీఏసీ చైర్మన్ గాంధీ పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన వారిలో శేరిలింగంపల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి, జిహెచ్ఎంసి ప్రాజెక్ట్స్ చీఫ్ ఇంజనీర్ సానె భాస్కర్ రెడ్డి, ఎస్ఈ శ్రీలక్ష్మి, ఈఈ నామ్య, డీఈ హరీష్ బాబు, ఏఈ శివకృష్ణ, శేరిలింగంపల్లి జోన్ ఎస్ఈ శంకర్ నాయక్, డీఈ ఆనంద్, తదితరులు పాల్గొన్నారు


జేఎన్టీయూ హైదరాబాదులో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే 2025 2

## మురళి కృష్ణ కాలనీలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి





**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జూన్ 27 :** మచ్చ బొల్లారం డివిజన్ మురళీకృష్ణ ఎన్క్లేవ్ లో 15 లక్షల రూపాయల వ్యయంతో కూడిన పార్క్ అభివృద్ధి పనుల లో భాగంగా బోర్వెల్ పనులకు శంకుస్థాపన చేసిన స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ పార్కులో బోర్వెల్ పైప్ లైన్ గ్రీనరీ పాత్ వేస్ బెంచెస్ మొదలగు సమకూర్చారని తెలియపరిచారు కాలనీ సమస్యలపై కూడా సామరస్యంగా విని మౌలిక వసతులు కల్పించుట తన కర్తవ్యం గా భావిస్తానని ఆయన చెప్పడం జరిగింది డ్రైనేజీ సమస్యలు అంతర్గత రోడ్లపై కూడా అవగాహన గావించారు కాలనీవాసులు మహేందర్ రెడ్డి భూపతిరెడ్డి సంతోష్ సతీష్ రెడ్డి దిలీప్ చంద్రశేఖర రావు నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి కొండల్ రెడ్డి దేవేందర్ వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు నిధులు కేటాయించండి





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 27:** తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల విద్యార్థుల భవిష్యత్‌ను మెరుగుపరచేందుకు ప్రభుత్వం "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ " ప్రాజెక్టును చేపట్టింది. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఒక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు లక్ష్యంగా ఈ ప్రాజెక్టును రూపొందించారు. ఈ మేరకు ఇప్పటివరకు రూ.200 కోట్లు ఖర్చుతో 55 పాఠశాలల నిర్మాణానికి ఆమోదం లభించింది. ఈ పాఠశాలలు అంతర్జాతీయ ప్రమాణాల విద్యను అందించనున్నాయి. ఈ ప్రాజెక్టుకు ఆర్థిక సహాయం అందించాల్సిందిగా కేంద్ర మంత్రి రాందాస్ కి రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# జేఎన్టీయూ హైదరాబాదులో
# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే 2025

- విద్యార్థులంతా జేఎన్టీయూ బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలని పిలుపు
- మార్కులు మాత్రమే కాక, జీవన విలువలతో ఎదగాలి
- కోర్ ఇంజినీరింగ్ మౌలిక స్థాయిలో నేర్చుకోవాలి
- యూనివర్సిటీ 2024, 25 విద్యా సంవత్సరం వార్షిక నివేదిక విడుదల








**కూకట్ పల్లి, జూన్ 27, (నవభూమి ప్రతినిధి) :** డైమండ్ జూబిలీ సంవత్సరాన్ని పురస్కరించుకొని, జేఎన్టీయూ హైదరాబాదు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ లో గ్రాడ్యుయేషన్ డే 2025 ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ పూర్వ విద్యార్థి, తెలంగాణ విద్యా సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ వ్యవస్థాపక సంచాలకులు ఐ. గణపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జేఎన్టీయూ హైదరాబాదు ఉపకులపతి ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి అధ్యక్షత వహించగా, రెక్టర్ ప్రొఫెసర్ కె. విజయ్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు మరియు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.వి. నరసింహారెడ్డి ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ వేడుకలో పూర్వాధ్యక్షులు, విభాగాధిపతులు, డైరెక్టర్లు, కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ముందుగా కళాశాల ఉపప్రిన్సిపాల్ డా. వి. పద్మావతి అతిథులు, పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులకు హృదయపూర్వక స్వాగతం తెలిపారు. అనంతరం యూనివర్సిటీ ఉపకులాపతి ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...ఫుడ్, ఎనర్జీ, వాటర్ మోడల్ ఆధారంగా పరిశోధనా దిశగా విశ్వవిద్యాలయం ను కేంద్రీకరించబోతున్నట్లు తెలిపారు. జర్మనీలోని యూనివర్సిటీ ఆఫ్ కాసెల్ మరియు రోయుట్లింగెన్ యూనివర్సిటీలతో ఎంఎస్, డ్యుయల్ డిగ్రీ కోర్సులకు ఒప్పందాలు చేసుకున్నట్టు వెల్లడించారు. తాను వైస్ చాన్సలర్ పదవిని స్వీకరించి 3.5 నెలలే అయినా, గత 23 ఏళ్ల జేఎన్టీయూ సేవలో గడిపిన విషయాన్ని గుర్తు చేశారు. మీరు ఎక్కడికి వెళ్లినా జేఎన్టీయూ పేరును నిలిపే విధంగా గర్వంగా అంబాసిడర్లు గా అవ్వాలని విద్యార్థులకు సందేశమిచ్చారు. ముఖ్య అతిథి గణపతి రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం కోర్ ఇంజినీరింగ్ పట్ల ఆసక్తి తగ్గిపోతుండడంపై ఆవేదన వ్యక్తం చేశారు. కంప్యూటర్ సైన్స్ ఎప్పుడైనా నేర్చుకోవచ్చు. కానీ కోర్ ఇంజినీరింగ్ మౌలిక స్థాయిలో నేర్చుకోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ విద్యా సంస్థలు కోర్ శాఖలను ప్రోత్సహించాలని ఆయన కోరారు..రెక్టర్ ప్రొఫెసర్ కె. విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ..1960లో 90 మంది విద్యార్థులతో ప్రారంభమైన కళాశాల నేడు 7000 మంది విద్యార్థులతో విస్తరించిందన్నారు. మీరు ఉన్నత స్థానాల్లో ఉన్నప్పుడు, మీ జూనియర్లకు అవకాశాలు కల్పించాలని...ఇదే మా స్వల్పమైన కోరిక అని స్పష్టంగా పేర్కొన్నారు. డా. కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ముఖ్య అతిథులను మరియు పూర్వ విద్యార్థులని గౌరవపూర్వకంగా అభినందించారు. 1970, 1980 ల బ్యాచ్ పూర్వ విద్యార్థుల హాజరును గుర్తుచేస్తూ విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. మార్కులు మాత్రమే కాక, జీవన విలువలతో ఎదగాలని సూచించారు. ఆనందం ఒక గమ్యం కాదని, అది జీవన పద్ధతని అన్నారు. ఇక్కడ విద్య అభ్యసించిన విద్యార్థులంతా జేఎన్టీయూ బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలని కోరారు. అనంతరం జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం 2024, 25 విద్యా సంవత్సరం వార్షిక నివేదికను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.వి. నరసింహారెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా విద్యా కార్యక్రమాలు, ప్లేస్మెంట్లు, పరిశోధనలో సాధించిన పురోగతి తదితర అంశాలపై సమగ్రమైన వివరణ ఇచ్చారు. ప్రస్తుతం విశ్వవిద్యాలయంలో 12 విభాగాలు, 6 కేంద్రాల ద్వారా మొత్తం 59 విద్యా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఇందులో బి.టెక్‌లో 12 శాఖలు (ఇంటేక్: 792), ఇంటిగ్రేటెడ్ డ్యూయల్ ప్రోగ్రామ్ లో 6 కోర్సులు (331 మంది), డ్యూయల్ డిగ్రీ మాస్టర్ ప్రోగ్రామ్ లో 4 కోర్సులు (80 మంది) అందిస్తున్నారు. పీజీ కోర్సులుగా ఎంసీఏ (1), ఎంఎస్సీ (7), ఎంఫార్మసీ (4), ఎం.టెక్ (25) %-% మొత్తంగా 1051 మంది విద్యార్థులు చేరారన్నారు. ప్రస్తుతం పీహెచ్.డి. విద్యార్థులతో కలిపి మొత్తం విద్యార్థుల సంఖ్య 5738 గా ఉందన్నారు. ప్రస్తుతం 289 మంది అధ్యాపక సిబ్బంది, 354 మంది బోధనేతర సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో 110 పైగా ప్రముఖ కంపెనీలు క్యాంపస్ ప్లేస్మెంట్లకు రాగా మొత్తం 620 ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు. గరిష్ఠ ప్యాకేజ్ 26.35 లక్షలుగా నమోదవ్వగా, సగటు ప్యాకేజ్ 7 లక్షలుగా ఉందన్నారు. కోర్సులవారీగా ప్లేస్మెంట్ శాతం బి.టెక్ 60 శాతం, ఎం.టెక్ 69 శాతం, ఎంసీఏ 82 శాతం, ఎంఎస్సీ 52 శాతం గా ఉందని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయంలో 4 బాలుర హాస్టళ్లు, 2 బాలికల హాస్టళ్లు ఉన్నాయని, వీటితో కలిపి మొత్తం 3439 మంది విద్యార్థులకు వసతి కల్పిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా ఈ ఏడాది 185 పరిశోధనా రచనలు జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితమవ్వగా.. 12 పుస్తకాలు, 36 అధ్యాయాలు విడుదల య్యాయన్నారు. వివిధ విభాగాల్లో 30 పెటెంట్లు నమోదు అయ్యాయని తెలిపారు. పరిశోధన నిధుల విషయంలో జేఎన్‌టీయూహెచ్, ఈ ఏడాది రూ.19.42 కోట్లను డీఎస్‌టీ, డీబీటీ, ఏఐసీటీఈ, సీరబ్ తదితర సంస్థల నుండి పొందినట్లు పేర్కొన్నారు. అంతిమంగా, ముఖ్య అతిథి, ఉపకులపతి, రెక్టర్, రిజిస్ట్రార్ లు కలిసి వివిధ విభాగాల విద్యార్థులకు పట్టాలను అందజేశారు. ఈ క్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందోత్సవాలను వ్యక్తం చేశారు.

# గిగ్ వర్కర్ల కోసం త్వరలో తెలంగాణ ప్రభుత్వం యాక్ట్

- మంత్రి వివేక్ వెంకటస్వామి వెల్లడి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 27:** గిగ్ వర్కర్ల హక్కుల కోసం కొత్త చట్టం తేవాలని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.ఇప్పటికే రాజస్థాన్, కర్ణాటక లో గిగ్ వర్కర్ల కోసం యాక్ట్ లు ఉన్నాయి. గిగ్ వర్కర్ల హక్కుల కోసం ప్రత్యేకంగా బోర్డు ఏర్పాటు చేయాలని ఆలోచన జరుగుతుంది. గిగ్ వర్కర్ల హక్కుల అమలు కోసం 66 సలహాలు సూచనలు వచ్చాయి. గిగ్ వర్కర్ల హక్కుల కోసం ప్రభుత్వం ఫస్ట్ స్టెప్ వేయబోతోంది. గిగ్ వర్కర్ల తో తరచూ చర్చలు జరిపి సలహాలు, సూచనలు తీసుకుంటున్నాం. గిగ్ వర్కర్ల యాక్ట్ ను త్వరలోనే కేబినెట్ పంపబోతున్నాం. తెలంగాణలో నాలుగున్నర లక్షల గిగ్ వర్కర్లు ఉన్నారు. కొత్త యాక్ట్ గిగ్ వర్కర్ల కు ఎంతో ఉపయోగపడుతుంది. బిల్లులో 1 లేదా 2 శాతం సెస్ పెట్టడానికి బోర్డు ద్వారా అమలు చేసేందుకు కసరత్తు చేస్తున్నాం.

# ఎస్సీల వర్గాలకు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

## కేంద్రాన్ని కోరిన మంత్రి లక్ష్మణ్ కుమార్

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 27:** తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గాల అభివృద్ధికి గాను రూ.232.68 కోట్లు (పిసిఆర్ పథకం కింద) మరియు రూ.36.13 కోట్లు పథకం కింద) మంజూరు చేయాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు. ఇది ద్వారా సామాజిక న్యాయం, సాధికారత, సమగ్ర అభివృద్ధి లక్ష్యాలకు తెలంగాణ చేరువ కానుంది అని మంత్రి తెలిపారు

# ఎస్.సి అశోక్ రెడ్డితో బాక్స్ డ్రైన్ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల



**ఉప్పల్ -నవభూమి:** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్,జిహెచ్ఎంసి ఎస్సీ అశోక్ రెడ్డితో కలిసి డివిజన్లోని పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించడం జరిగింది.బ్యాంక్ కాలనీలో 70 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులకు పెద్ద పెద్ద బండ రాళ్లు రావడంతో పనులు మెల్లగా సాగుతున్నాయని త్వరత గతిన పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరడం జరిగింది.అదేవిధంగా మల్లికార్జున్ నగర్ కాలనీలో హైకోర్టు కాలనీ నాచారం చెరువు నుంచి వచ్చే స్ట్రామ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ తరచుగా మ్యాన్ హోల్స్ పొంగుతున్నదని,ఇళ్లల్లోకి నీళ్లు చేరుతున్నాయని, ప్రత్యామ్నాయ మార్గం ద్వారా చెరువు నీళ్లు ఇళ్లల్లోకి రాకుండా చర్యలు చేపట్టాలని కోరడం,జరిగింది.ఈకార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు,ఈఈ హరిలాల్, డిఈ వెన్నెల గౌడ్, ఏఈ రాధిక టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి,కోకొండ జగన్,ముద్దం శ్రీనివాస్ యాదవ్, రామాంజనేయులు, ఫారూఖ్, అశోక్ చారి,సుందర్, షఫీ, సంతోష్, సంతోష్ రెడ్డి,ఆటో బాలు, శ్యామ్, బంటి గౌడ్ బాలు,పాల్గొన్నారు

# 30న ఫార్మసిస్ట్ పోస్టులకు జాబ్-మేళా

## 100 ఫార్మసిస్ట్ పోస్టుల భర్తీ

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 27 :** ఉస్మానియా యూనివర్సిటీ లోని ఎంప్లాయిమెంట్ బ్యూరో ఆధ్వర్యంలో అపోలోలి ఫార్మసీ ఆధ్వర్యంలో ఈ నెల 30 న ఉదయం 11 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నది. ఉస్మానియా యూనివర్సిటీ, ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్న ఎంప్లాయిమెంట్ బ్యూరోలి కార్యాలయంలో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నారులి. అపోలో ఫార్మసీ లోని ఫార్మాసిస్టు, అసిస్టెంట్ ఫార్మసిస్ట్ లకు చెందిన 100 పోస్టులను ఈ జాబ్ మేళా ద్వారా భర్తీ చేయనున్నారు డీ ఫారసీ, బీ ఫార్మసీ, ఎం.ఫార్మసీ, డిగ్రీ చేసిన యువతి యువకులకు18 నుండి 35 సంవత్సరాల వయసు వారికి మాత్రమే ఈ జాబ్ మేళాలో అవకాశంలి కల్పిస్తున్నట్లు యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఒక ప్రకటనలో తెలియజేసిందిలి. లిరూ.12,000 నుండి రూ.25,000 వేలవరకు వేతనం ఉండే ఈ ఫార్మసిస్ట్ ఉద్యోగాలకు మరిన్ని వివరాలకు టి. రఘుపతి, హెచ్ఆర్ 82476 56356)ను సంప్రదించాలని ఆ ప్రకటనలో కోరారు. విద్యార్హతల సర్టిఫికెట్ల జిరాక్స్‌తో ఉస్మానియా యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ బ్యూరో,వద్ద నేరుగా జూన్ 30,2025న హాజరు కావాలని ప్రకటనలో పేర్కొన్నారు

# ఏఐ యుగంలో యువతకు కొత్త అవకాశాలు

## రామగుండం నుండి ప్రపంచ వేదికకు వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో ప్రసంగించిన రాహుల్ అత్తులూరి




**ఖైరతాబాద్ జూన్ 27 (నవభూమి ప్రతినిధి)-** ఏజెంటిక్ ఏఐ వల్ల ఎంట్రీ-లెవల్ ఉద్యోగాలపై పడుతున్న ప్రభావం గురించి, యువతకు కొత్త అవకాశాలు ఎలా సృష్టించాలనే విషయంపై రాహుల్ అత్తలూరి ప్రసంగించారు. ఏఐ యుగంలో యువతకి చక్కటి ఉద్యోగ అవకాశాలు అందించేందుకు భారత ప్రభుత్వం, తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు, పరిశ్రమలు, విద్యా సంస్థలు కలిసి పనిచేస్తున్న విధానాన్ని రాహుల్ అత్తులూరి వివరించారు. టెక్ విద్యా రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న నెక్స్ట్ వేవ్ మరియు ఎన్ఐఏటి సహ-వ్యవస్థాపకుడు, సీఈఓ రాహుల్ అత్తులూరికి అరుదైన గౌరవం లభించింది. చైనా లోని టియాన్జిన్ లో జరిగిన 'ఆన్యువల్ మీటింగ్ ఆఫ్ ది న్యూ చాంపియన్స్'కి రాహుల్ ని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ఆహ్వానించింది. ఈ మీటింగ్ ని సమ్మర్ దావోస్ అని కూడా అంటారు. అధునాతన టెక్నాలిజీలతో వేగంగా మారిపోతున్న జాబ్ మార్కెట్‌లో, ముఖ్యంగా ఏజెంటిక్ ఏఐ వల్ల ఎంట్రీ-లెవల్ ఉద్యోగాలపై పడుతున్న ప్రభావం గురించి, యువతకు కొత్త అవకాశాలు ఎలా సృష్టించాలనే విషయంపై ఆయన ప్రసంగించారు. తెలంగాణలోని రామగుండానికి చెందిన రాహుల్ అత్తులూరి, ట్రిపుల్ ఐటీ హైదరాబాద్ లో చదివారు. ఇప్పుడు దేశ విద్యా రంగాన్ని టెక్నాలజీతో మెరుగుపరుస్తున్న ప్రముఖ నాయకులలో ఒకరిగా ఎదిగారు. ఎంతో మంది తెలుగు రాష్ట్రాల యువతకు ప్రేరణగా నిలిచారు.వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ యూ ఈ ఫ్ ) అనే సంస్థ స్విట్జర్లాండ్‌లోని కోలోగ్నీ వేదికగా ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో ప్రపంచాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా కృషి చేస్తుంది. ఈ వేదికలో జరిగే వార్షిక సమావేశానికి ప్రపంచ నేతలు, ప్రముఖ కంపెనీల సీఈఓలు, పాలసీ రూపకర్తలు, పరిశోధకులు హాజరవుతారు. ప్రపంచ, ప్రాంతీయ, పరిశ్రమల అజెండాలపై చర్చలు జరుగుతాయి. మన దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ, బిల్ గేట్స్, డోనాల్డ్ ట్రంప్, సత్య నాదెళ్ల, సుందర్ పిచై, ఎలాన్ మస్క్ లాంటి అగ్ర నాయకులు గతంలో ఈ వేదికపై ప్రసంగించారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ కార్యక్రమాలలో వివిధ ప్రభుత్వాల మంత్రులు, ప్రపంచ ప్రఖ్యాత కంపెనీల . సి ఎక్స్ ఓ లు కూడా పాల్గొంటుంటారు.కెరీర్ పాత్వేస్ రీవైర్డ్" సెషన్‌లో రాహుల్ అత్తులూరి మాట్లాడుతూ, "భారతదేశ జనాభాలో 60 శాతం మంది యువతే. ఇది రెండు వైపులా పదును ఉన్న ఖడ్గం లాంటిది. వీరి ప్రతిభను చక్కటి మార్గంలో మలిచితే, ఇది ఒక పెద్ద వరం. లేదా అవకాశాన్ని వదిలేసినట్లైతే ఒక పెద్ద భారంగా మారుతుంది," అని రాహుల్ పేర్కొన్నారు.టెక్నాలజీ మార్పుల ప్రభావం ఎప్పుడూ జే అక్షర రూపం లో ఉండే కర్వ్ లాగా ఉంటుంది. ప్రస్తుతం ఉద్యోగాలు కోల్పోతున్న దశలో ఉన్నాం. చాలా కంపెనీలు హైరింగ్‌ను ఆపేసాయి. కస్టమర్ సపోర్ట్ వంటి ఎంట్రీ లెవెల్ ఉద్యోగాలు తగ్గిపోతున్నాయి, ఏఐతో పనులు వేగంగా చేసుకుంటున్నాయి," అని రాహుల్ అన్నారు. అయితే ఇవన్నీ తాత్కాలికంగా జరిగే మార్పులేనని రాహుల్ స్పష్టం చేస్తూ, "మూడు నుంచి ఐదు సంవత్సరాల్లో ఏఐ స్కిల్స్ ఉన్న వారి కోసం ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ పెరుగుతుంది. జనరేటివ్ ఏఐ వల్ల భారీ స్థాయిలో అవకాశాలు వస్తాయి. దానికి భారత్ సిద్ధంగా ఉండాలి. ఏజెంటిక్ ఏఐ వల్ల ఎంట్రీ లెవెల్ పనులు వేగంగా ఆటోమేట్ అవుతున్నాయి. దీని ఫలితంగా, సంప్రదాయ ఉద్యోగ మార్గాలు మారిపోతున్నాయి. ఇలాంటి సమయంలో పరిశ్రమలు, విద్యా సంస్థలు కలసి పని చేయడం చాలా కీలకం. డిగ్రీలతో పాటు స్కిల్స్‌కి కూడా ప్రాధాన్యత ఇవ్వాలి. స్కిల్ క్రెడెన్షియల్స్‌పై మరింత దృష్టి పెట్టాలి" అని అన్నారు. అలాగే, విద్యలో ఏఐ పాత్ర గురించి మాట్లాడుతూ, "విద్యార్థులు ఏఐని ఏఐ సహాయంతోనే నేర్చుకోవాలి. కంపెనీలు తమకు కావలసిన నైపుణ్యాలను స్పష్టంగా వెల్లడించాలి. ఇలా చెయ్యడంతో విద్యార్థులు రాబోయే ఉద్యోగ అవసరాలకు అనుగుణంగా తయారవుతారు" అని అన్నారు.భారత ప్రభుత్వం మరియు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు కలిసి, యువతకు ఏఐ యుగానికి అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు విస్తృతమైన చర్యలు చేపడుతున్నట్లు రాహుల్ అత్తులూరి వివరించారు. అలానే యువత కేవలం ఏఐ స్కిల్స్ మాత్రమే కాదు, మానవతా విలువలతో కూడిన నైపుణ్యాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా నేర్చుకోవడం అవసరం అన్నారు. అలాగే, ఏఐ లో ప్రావీణ్యం సాధించి పరిశ్రమలో విలువైన వ్యక్తులుగా ఎదగాలి అని వివరించారు.ప్రస్తుతం ఉన్న డిజిటల్ డివైడ్ ను నివారించాలంటే, విద్యలో ప్రారంభ దశ నుంచే విద్యార్థులకు ఏఐ టూల్స్ అందుబాటులో ఉండాలి. ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అందరికీ చేరువలో ఉండాలి. ప్రత్యేకంగా, నో-కోడ్ లేదా లో-కోడ్ టూల్స్‌తో విద్యార్థులు కొత్త ప్రాజెక్టులు బిల్డ్ చెయ్యాలి, ఏఐ ఏజెంట్లను ఉపయోగించాలి. ఇలా నేర్చుకోవడం వల్ల ఇండస్ట్రీలోకి ప్రవేశించే సమయానికి చక్కటి స్కిల్స్ తో సిద్ధంగా ఉంటారు," అని రాహుల్ అత్తులూరి అన్నారు.

2024లో నెక్స్ట్ వేవ్ ను వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (. యూ ఈ ఫ్ ) టెక్నాలజీ పయనీర్ గా గుర్తించింది. ఈ గౌరవం ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా ఉన్న కేవలం 100 సంస్థలకు మాత్రమే దక్కుతుంది. గతంలో గూగుల్, స్పోటిఫై, ఎయిర్ బీఎన్‌బీ, ట్విట్టర్ (ఇప్పుడు ఎక్స్) లాంటి సంస్థలు ఇదే గుర్తింపు పొందాయి. తర్వాత అవన్నీ ప్రపంచాన్ని మార్చిన టెక్ కంపెనీలుగా నిలిచాయి. భారత స్కిలింగ్ విప్లవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన రాహుల్ అత్తులూరివరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సమ్మర్ దావోస్ లో రాహుల్ అత్తులూరి పాల్గొనడం నెక్స్ట్ వేవ్ కి కీలక మైలురాయిగా నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా ఈ సంస్థ గుర్తింపు పొందుతోంది. ఏఐ ఆధారితంగా, స్థానిక భాషల్లో నేర్చుకునేలా రూపొందించిన నెక్స్ట్ వేవ్ లెర్నింగ్ ప్లాట్ఫారం యొక్క వినూత్న విధానం అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకుంటోంది.

# ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్లకు శుభవార్త

- 180.38 కోట్ల విలువైన మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు ఒకేసారి క్లియర్ చేయబడ్డాయి
- 26,519 మంది ఉద్యోగులు పెన్షనర్లకు ఉపశమనం
- డిప్యూటీ సిఎం మునుపటి ప్రభుత్వం నుండి పెండింగ్‌లో ఉన్న బిల్లులను కూడా క్లియర్ చేస్తుంది



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 27:** ప్రభుత్వం తన ఉద్యోగులు పెన్షనర్లకు తీపి వార్తలను అందించింది. ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్లకు సంబంధించిన అన్ని మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులను క్లియర్ చేయడానికి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కా మల్లు. 180.38 కోట్ల నిధులను విడుదల చేశారు. ఇటీవల 2 డా పెంపును ప్రకటించిన తరువాత, ఇప్పుడు మెడికల్ రీయింబర్స్‌మెంట్‌లు కూడా వేగంగా పరిష్కరించబడుతున్నాయి. ఉద్యోగులు ప్రభుత్వం ఒక ఆదర్శ కుటుంబం: డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కా మల్లు ఇటీవల తొమ్మిది రోజుల్లోనే రైతుల ఖాతాలకు రైతుల ఖాతాలకు ఇటీవల, 000 9,000 కోట్ల ఖాతాలకు బదిలీ చేసిన ప్రజా ప్రభుత్వం, ఇప్పుడు ప్రతిపక్ష అంచనాలను తగ్గించింది -మరుసటి రోజు ఉద్యోగులకు. 180.38 కోట్ల విలువైన వైద్య రీయింబర్స్‌మెంట్ బిల్లులను తగ్గించింది. జూన్ 13న, ప్రభుత్వ ఉద్యోగులు మరియు పెన్షనర్ల కోసం ప్రభుత్వం రెండు ప్రియమైన భత్యం (డిఎ) ను ప్రకటించింది. ఇప్పుడు, ఇది మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులను కూడా క్లియర్ చేసింది. డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కా, ఉద్యోగుల సంక్షేమ క్యాబినెట్ ఉప కమిటీ ఛైర్మన్‌గా, కేవలం 15 రోజుల్లోనే అనేక ఉద్యోగుల సమస్యలను పరిష్కరించారు-ఇది గొప్ప విజయం. తీవ్రమైన ఆర్థిక పరిమితులు బహుళ పెద్ద-స్థాయి సంక్షేమ పథకాలు ఉన్నప్పటికీ, డిప్యూటీ సిఎం పెండింగ్‌లో ఉన్న వైద్య రీయింబర్స్‌మెంట్ బిల్లులకు ప్రాధాన్యత ఇచ్చింది వాటిని ఆలస్యం చేయకుండా

# విద్యా ప్రమాణాలు మెరుగైన వసతులే ప్రామాణికం

- ఇంజినీరింగ్ కళాశాలల ఫీజుల నిర్ణయంపై ప్రభుత్వం యోచన
- గత విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ నివేదిక పరిశీలన
- పరిగణనలోకి సుప్రీంకోర్టు తీర్పులు
- ఆయా అంశాల అధ్యయనానికి కమిటీ నియామకం
- నిర్దేశిత సమయంలోనే ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ ప్రారంభం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 27:** రాష్ట్రంలో ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజుల నిర్ణయంపై హేతుబద్ధమైన నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఆయా కళాశాలల్లో బోధన సిబ్బంది, బోధన స్థాయి, కళాశాలల్లో ల్యాబ్‌లు, భవనాలు.. ఇతర వసతులు... ఇలా ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తదనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలనే భావనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. కృత్రిమ మేధ (ఏఐ) వంటి కోర్సులు సాంకేతిక రంగంపై బలమైన ప్రభావం చూపుతున్న నేపథ్యంలో తెలంగాణలోని ఇంజినీరింగ్ కళాశాలలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పోటీ పడేలా ఉండాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. మారుతున్న మార్కెట్ అవసరాలకు తగినట్లు కళాశాలలు ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతూ ప్రణాళికబద్ధంగా ముందుకువెళ్లేలా వ్యవస్థను రూపొందించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇంజినీరింగ్ కళాశాలల్లో మెరుగైన వసతులు, బోధన సిబ్బంది, ల్యాబ్‌లు. ఏఐసీటీఈ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండాలని ఆశిస్తున్నారు. ఫీజుల నిర్ణయానికి వీటినే ప్రాతిపదిక తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఫీజుల నిర్ణయానికి సంబంధించి ఇస్లామిక్ అకాడమీ ఆఫ్ ఎడ్యుకేషన్ వర్సెస్ కర్ణాటక, పీఏ ఇనాందార్ అండ్ అదర్స్ వర్సెస్ మహారాష్ట్ర కేసుల్లో. ఆయా కళాశాలల్లోని వసతులు, ల్యాబ్‌లు, లెక్చరర్లకు ఆ సంస్థ ఇచ్చే వేతనాలు, బోధన, బోధనేతర సిబ్బంది, కళాశాల భవిష్యత్ ప్రణాళికలు, కళాశాల ప్రమాణాల పెంపునకు తీసుకుంటున్న నిర్ణయాలనుప్రతిపాదిక చేసుకోవాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఫీజుల నిర్ణయంలో సుప్రీంకోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇంజినీరింగ్ కళాశాలల్లో వసతులు, బోధన సిబ్బంది. ఇతర వ్యవహారాలపై గత ప్రభుత్వం విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖతో తనిఖీలు చేయించింది. ఆ శాఖ క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేసి నివేదిక రూపొందించింది. కానీ గత ప్రభుత్వం ఆ నివేదికపై ఎటువంటి చర్య తీసుకోలేదు. కానీ తమకు నచ్చిన కళాశాలలకు ఫీజులు పెంచుకునే అవకాశాన్ని కల్పించి.. మరికొన్ని కళాశాలలకు మాత్రం పక్షపాత వైఖరితో మొండి చేయి చూపింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఆ నివేదిక పరిశీలనతో పాటు ఇంజినీరింగ్ కళాశాలల్లో అందుతున్న విద్యా ప్రమాణాలను మదింపు చేసి ఫీజులపై నిర్ణయం తీసుకునేందుకు ఒక కమిటీని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అదే సమయంలో ఇంజినీరింగ్ కళాశాలలో ప్రవేశాలకు సంబంధించిన కౌన్సెలింగ్ ప్రక్రియను నిర్దేశిత సమయంలోనే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సివిల్ సప్లై ఆఫీసు ముందు ధర్నా

### అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి



**ఉప్పల్ -నవభూమి:** అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని దళారులను అరికట్టాలని రేషన్ షాపులలో సరుకులను సక్రమంగా అందజేయాలని రేషన్ బియ్యం అమ్ముకుంటున్న రేషన్ షాపులపై వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సిపిఎం నాయకులు పేర్కొన్నారు, శుక్రవారం ఉప్పల్ సివిల్ సప్లై ఆఫీసు ముందు ధర్నా నిర్వహించి ఏఎస్ఓ సౌందర్యకి వినతి పత్రం అందజేశారు,ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జే,వెంకన్న, సర్కిల్ కమిటీ సభ్యులు ఊర్మిళ,పద్మ, భీష్మాచారి, ఉపేందర్, వై, వెంకటేశ్వర్లు, సిపిఎం పార్టీ నాయకులు వెంకటేష్, మురళీమోహన్, వసంతరావు, రవికుమార్,తదితరులు పాల్గొన్నారు,

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపిన ఉద్యోగ జేఏసీ

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 27:** ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లు ల మొత్తం 180.38 కోట్లు విడుదల చేసిన సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లుకు ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం సాయంత్రం ప్రజాభవన్ లో ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలు డిప్యూటీ సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. రోజుల వ్యవధిలోనే డి ఎల జీవోవిడుదల చేయడం, మహిళా శిశు సంక్షేమ శాఖ, ప్రణాళిక శాఖలో క్యాడర్ స్ట్రెంత్ పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయడం, ఉద్యోగులు, పెన్షనర్ల హెల్త్ ఇన్సూరెన్స్ పథకం, ప్రమోషన్లకు సంబంధించి వివిధ శాఖల్లో డి పి సి కమిటీలు వేగంగా పనిచేయడంపై ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, జేఏసీ వైస్ చైర్మన్ దేవరకొండ సైదులు,నాయకులు చావా రవి, సదానంద గౌడ్, సైదులు, ముజీబ్, కస్తూరి వెంకట్ పాల్గొన్నారు

## ప్రగతి నగర్ కాలని సమస్యలు తప్పక పరిష్కరిస్తా

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** రామంతపూర్ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ లో నెలకొన్న సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. సైనిక్ పూరిలోని ఎమ్మెల్యే నివాసంలో ప్రగతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేశారు. కాలనీ ప్రధాన సమస్యలు డ్రైనేజీ వ్యవస్థ రోడ్స్ గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి,వెంకట్ రావు, కృష్ణమూర్తి, బుచ్చిరెడ్డి, జగదీశ్ రెడ్డి,ప్రవీణ్ గౌడ్, ప్రభాకర్ యాదవ్,శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్స్ అమలు చేయాల్సిందే: ఎంపీ వద్దిరాజు







**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 27:** బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాకే స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిపించాలని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కామారెడ్డి బహిరంగ సభలో,ఎన్నికల ప్రచారంలో,మేనిఫెస్టోలో బీసీలకిచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికలు,విద్యా, ఉద్యోగ రంగాలలో 42% రిజర్వేషన్స్ అమలు చేయాల్సిందేనని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు. ఇందుకోసం బాధ్యతగల ప్రతిపక్షంగా తమ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని, కాంగ్రెస్ పాలకులు,నాయకత్వంతో మరింత వత్తిడి పెంచుతూనే ఉంటుందన్నారు.ఎంపీ వద్దిరాజు శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, సీనియర్ నాయకులు చిరుమళ్ల రాకేష్, ఉపేంద్రాచారి,కోతి కిశోర్ గౌడ్ లతో కలిసి శుక్రవారం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో విలేకరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కాంగ్రెస్ పాలనలో బీసీలకు అన్ని రంగాలలో తీరని అన్యాయం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు.జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు మంత్రిమండలిలో కేవలం మూడంటే మూడు పదవులు మాత్రమే ఇవ్వడం ఏ మాత్రం సమంజసం కాదన్నారు.మున్నూరుకాపు,యాదవ, ముస్లిం, లంబాడీ కుర్మ,చాకలి కులాల వారికి మంత్రివర్గంలో చోటివ్వకపోవడం బాధాకరమని ఎంపీ రవిచంద్ర అన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తన హయాంలో బీసీలకు సముచిత ప్రాధాన్యతనిచ్చి గౌరవించారని చెప్పారు.అసెంబ్లీ స్పీకర్ గా మధుసూదనాచారి, శాసనమండలి ఛైర్మన్ గా స్వామిగౌడ్, మంత్రులుగా ఈటల రాజేందర్,గంగుల కమలాకర్,జోగు రామన్న,తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, పద్మారావు గౌడ్,తనతో పాటు కేశవరావు,డీ.శ్రీనివాస్,బండా ప్రకాష్ ముదిరాజ్ లను రాజ్యసభకు పంపి గౌరవించారని పేర్కొన్నారు. హైదరాబాద్ మహానగర మేయర్లుగా బొంతు రాంమోహన్, విజయలక్ష్మి తదితరులకు పదవులిచ్చారని ఎంపీ వద్దిరాజు వివరించారు.కేసీఆర్ సుపరిపాలనకు పూర్తి భిన్నంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని,కులగణన సందర్భంగా కూడా బీసీల జనాభాను తక్కువ చేసి చూపారని గుర్తు చేశారు.తమిళనాడు తరహాలో బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు జరిపించాలని, ఇందుకోసం కాంగ్రెస్ పాలకులు కేంద్ర ప్రభుత్వంపై మరింత వత్తిడి పెంచాలని ఎంపీ రవిచంద్ర డిమాండ్ చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా, ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్స్ సాధించుకునేందుకు ఇదే సరైన సమయమని, ఇందుకు బీసీ కులాల వారందరం మరింత ఐక్యతతో పోరాడుదామని ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు.బీసీలకు 42% రిజర్వేషన్స్ సాధనకు ప్రధాని నరేంద్రమోడీ వద్దకు వెంటనే అఖిలపక్షాన్ని తీసుకువెళ్లి పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టేలా చిత్తశుద్ధితో కృషి చేయాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన డిమాండ్ చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ కోసం యుపీఏ పక్షాలతో కూడి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీవ్రతరం చేయాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డిపై, కాంగ్రెస్ నాయకత్వంపై ఉందన్నారు.పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టినప్పుడు బీసీల పక్షాన బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతునిస్తుందని ఎంపీ వద్దిరాజు హామీనిచ్చారు.

## హన్మంతన్న శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 27:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ సెల్ చైర్మన్ గువ్వ రవి ముదిరాజ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి గార్లకు ఓబీసీ సెల్ కన్వీనర్‌గా షెక్ బిక్కన్ షాని నియమించిన సందర్భంగా వారికీ ధన్యవాదాలు తెలియజేస్తూ. ఈరోజుకుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మధ్యదాపూర్వకంగా కలవగా హన్మంతన్న శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో నిజాంపేట్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, మహిళ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రటరీ షేక్



రఫీయాబేగమ్, 1వ డివిజన్ జనరల్ సెక్రటరీ నవీన్ కుమార్ పాల్గొన్నారు

# రేవంత్ రెడ్డి పాలనలో వికలాంగులకి స్వర్ణ యుగం

- వికలాంగుల సంక్షేమమే ప్రధాన ఎజెండాలి
- వికలాంగులకి పెద్దన్న లా అనుక్షణం తోడుగా ఉంటా
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్
- ఎస్సీ ఎస్టీ, మైనారిటీ, వికలాంగుల, వయో వృద్ధుల, ట్రాన్స్ జెండర్ ల సంక్షేమ శాఖ మంత్రి వర్యులు
- సీఎం రేవంత్ రెడ్డి,శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వికలాంగుల ఆత్మ బంధువులు
- బాధ్యతలు స్వీకరించన వెంటనే వికలాంగుల కోసం సంతకం చేసి భారత దేశ చరిత్రలోనే మొదటి సీఎంగా రేవంత్ రెడ్డి , మొదటి మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ చరిత్ర సృష్టించారు
- ముత్తినేని వీరయ్య ప్రశంసలు















**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 27:** ఈ రోజు హెలెన్ కిల్లర్ 145వ జయంతి సందర్భంగా మలక్ పేట్ లోని వికలాంగుల, వయో వృద్ధులు, ట్రాన్స్ జెండర్ ల సంక్షేమం సహకార శాఖ కమిషన్ రేట్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి

ఈ ప్రోగ్రామ్‌కి ముఖ్య అతిది గాలి ఎస్సీ ఎస్టీ మైనారిటీ, వికలాంగుల, వయోవృద్ధుల ట్రాన్స్ జెండర్ ల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిధి గా విచ్చేసి వికలాంగుల పార్క్ లోని హెలెన్ కిల్లర్ విగ్రహానికి పూలలి లిమాలతో సత్కరించి తెలంగాణ రాష్ట్ర ములో ఉన్నా వికలాంగు లందరికిలి లిహెలెన్ కిల్లర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు

అనంతరం జరిగిన వికలాంగుల బహిరంగ సభలో ప్రసంగించారు

అక్కడే ఆవరణలో ఉన్నా బధిరుల స్కూల్ విద్యార్థుల తో కలసి సహాపంక్తి భోజనం చేశారులి లిస్వయంగా మంత్రివర్యులు బదిర విద్యార్థులకి భోజనం వడ్డించడం తో వికలాంగుల సంఘాలు హర్షంవ్యక్తం చేశారు

ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ నేను అట్టడుగు వర్గాల నుండి,పేద కుటుంబాల నుండి వచ్చానని, సామాన్యుల బాధలు నాకు తెలుసు అని నాపై నమ్మకం ఉంచి తెలంగాణ సీఎంలి లిరేవంత్ రెడ్డి ఈ సంక్షేమ శాఖ లు కేటాయించారు అని సీఎం రేవంత్ రెడ్డి నిజమైన వికలాంగులలి లిఆత్మ బంధువులు అని వారి ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో వికలాంగుల సంక్షేమం అద్భుతంగా చేస్తాను అని, వారిలి లిహక్కుల ను కాపాడతాను అని, వికలాంగుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా, వారి ఆర్థికలి లిఅభివృద్దే మొదటి లక్ష్యంగా పనిచేస్తామని తెలియ జేశారు త్వరలోనే వికలాంగుల తో నీలి లిప్రత్యేక సమావేశం ఏర్పరిచి సమస్యలు ను పరిష్కారం చేస్తాను అని అన్నారు తానులి గత 40 ఏండ్లుగా వికలాంగుల కి అండగా ఉన్నాను అని ఇప్పుడు కూడా వికలాంగుల లికుటుంబం లో సభ్యుడిగా రేవంత్ రెడ్డి అండతో వికలాంగుల అభివృద్ధిలో ముందుంటాను అనిలి లిఅన్నారులి

గత ప్రభుత్వం వికలాంగుల కార్పొరేషన్ కి 10 ఏండ్ల లో 64 కోట్లు కేటాయిస్తే రెండు సంవత్సరాలు లోనే 100 కోట్లులి లికేటాయించిన ఘనచరిత్ర సీఎం రేవంత్ రెడ్డి ది అన్నారు

హెల్లేన్ కిల్లర్ గారు పుట్టు మూగ, చెవుడు, అందురాలై న వారు వెనుకడుగు వేయకుండా,లి లిరచయిత గా, విద్యావేత్త గా, సామాజిక హక్కుల ఉద్యమ కారిణిగా 19 వ శతా బ్దములోనే రెండవ పవర్‌లి ఫుల్ వ్యక్తిగా చరిత్ర సృష్టించింది అని వారు మానవాలికే ఆదర్శం అన్నారు

ఈ సందర్భంగా తెలంగాణ వికలాంగుల కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేనిలి లివీరయ్యమాట్లాడుతూలి సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన క్షణాల్లోనేలి లివికలాంగుల సోదరి రజిని కి జాబ్ ఇచ్చి చరిత్రలో నే వికలాంగుల గురించి క్షణాల్లోనే ఆలోచన చేసిన వ్యక్తిగా, మొదటి ప్రాదాన్యత ఇచ్చిన సీఎంగా చరిత్ర సృష్టించారు అని మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కూడా బాధ్యతలు స్వీకరించిన మరుక్షణమే 2367 స్వయం సహాయక సంఘాల ను ప్రోత్సాహం ఇస్తూ వికలాంగుల సమూహాలను , వికలాంగుల కుటుంబాలను ఆర్థికంగా వృద్ధి చెందడమే లక్ష్యం గా 3కోట్ల 55 లక్షలను కేటాయిస్తూ ఉత్తర్వులు పై %ఉ%వికలాంగుల వ్యక్తి గత సమృద్ధి కోరకు 5కోట్ల పై సంతకాలు చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నే ఇలా చేసిన మొదటి మంత్రివర్యులు గా చరిత్ర సృష్టించారు అన్నారు బాధ్యత లు స్వీకరించి న ఆరు రోజుల్లోనే వికలాంగుల సంక్షేమ శాఖ వచ్చి, బదిర విద్యార్థులు తో కలసి భోజనం చేసిన మెదటి మంత్రి అన్నారు తెలంగాణ రాష్ట్ర ములో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వికలాంగుల పెద్దన్న %జవీ% రేవంత్ రెడ్డీ గారి ఆధ్వర్యంలో వికలాంగుల సంక్షేమం లో వినూత్న మార్పులు చేశామని వాటిలో వికలాంగుల కి 40%వైకల్యం కే ఉచితలి పరికరాలు (ట్రై మోటారైజ్డ్ స్కూటర్లు..... ఇతరత్రా పరికరాలు) అందించేలా %+ూ చీూ% 89తో పాటు లివికలాంగుల ను వికలాంగులు పెండ్లి చేసుకుంటే లక్ష రూపాయలులి అదనపు ప్రోత్సాహకం ఇవ్వాలని ఉత్తర్వులు ఇవ్వడం మొదటిసారి జరిగింది అని దీనితోనే వికలాంగుల సంక్షేమ ము లో తెలంగాణ లో స్వర్ణ యుగం ప్రారంభమైంది అని అన్నారు

**1) వికలాంగుల కి ఉన్నత విద్య లోలి 5%రిజర్వేషన్**

2) కోర్టు ఉద్యోగాల లో 5%రిజర్వేషన్

3) నిరుద్యోగులు కి ప్రత్యేక జాబ్ పోర్టల్ ను

4) వికలాంగుల సహకార సంస్థ లో వికలాంగ ఉద్యోగులు కి 15 ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న 2010,2015,2020%ూ=జ% నీ

5) హైదరాబాద్ జిల్లాలో 7 ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న 18 మంది వికలాంగుల కి బ్యాక్ లాగ్ ఉద్యోగాలను

6) 40% వైకల్యం బెంచ్ మార్క్ వైకల్యం కే వికలాంగుల ఉచిత పరికరాల తో పాటు అనేక పరికరాల్లో అర్హతల సడలింపు తో పాటు స్వయం సమృద్ధి సాధించేలా బిజినెస్ వెహికల్స్ నీ

7) వికలాంగుల ను వికలాంగులు పెండ్లి చేసుకుంటే కళ్యాణ లక్ష్మి తో పాటు అదనంగా లక్ష రూపాయలు ప్రోత్సాహం నీ

8) ఇందిరమ్మ ఇళ్ల లో 5%రిజర్వేషన్ నీ

9) రాజీవ్ యువ వికాసం లో 5%రిజర్వేషన్ నీ

10) అన్ని పోలీస్ స్టేషన్లలో పకడ్బందీగా వికలాంగుల హక్కుల చట్టం ప్రకారం రక్షణ కల్పించేలా ఉత్తర్వులతో

పాటు ఇప్పటికే అనేక అంశాల్లో వికలాంగుల సంక్షేమం కోసం %+.ూ% లు ఇచ్చి అమలు చేస్తున్నామని అన్నారు

ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి వికలాంగుల సంక్షేమ ము లో అభివృద్ధి ప్రదాత అన్నారులి

సీఎం రేవంత్ రెడ్డి , మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ వికలాంగుల ఆత్మలి బంధువులు అని కొని యాడారులి

వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ మాట్లాడుతూలి వికలాంగుల అభివృద్ధికి అనుక్షణం సిద్దంగా ఉన్నామని, ఇప్పటికే కొత్త ప్రభుత్వం లో వికలాంగుల సంక్షేమం కి అనేక నూతన జివో లు తెచ్చా మని తెలియజేశారు లిఈ కార్యక్రమం లో శాఖ సెక్రటరీ అనితా రామచంద్రన్ డైరెక్టర్ శైలజతో పాటు వివిధ హోదాల్లో ఉన్నాలి అధికారులు లిదాదాపు 1500మంది వికలాంగుల తోలి పాటు లిరాష్ట్ర ములో ఉన్నా అన్నీ వికలాంగుల సంఘాల నాయకుల తో పాటు మలక్ పేట్ కాంటెస్డ్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీరాఘవేంద్ర టిఫిన్ సెంటర్‌ను ప్రారంభించిన ఎంపీఆర్



**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్ డివిజన్ మెయిన్ రోడ్డులో శ్రీరాఘవేంద్ర టిఫిన్ సెంటర్ ను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.శుక్రవారం జరిగిన టిఫిన్ సెంటర్ ప్రారంభోత్సవానికి ఎంపీఆర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు.యువత స్వయం ఉపాధి రంగాలలో రాణించాలని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి సూచించారు. ఈకార్యక్రమంలో యజమానులు సి,ప్రదీప్ రాజు, సి,మధుసూదన్ రాజు, సందీప్ రాజు,వలపు శ్రీకాంత్ యాదవ్, బులెట్ అశోక్, నరేష్ ముదిరాజ్, డిల్లీ చంద్రశేఖర్ రెడ్డి, వంశీ గౌడ్, పాల్గొన్నారు

## శామీర్‌పేట్ నర్సింహ రెడ్డి భౌతికకాయానికి ఎంపీఆర్ నివాళి



**ఉప్పల్ -నవభూమి:** ఉప్పల్‌కు చెందిన షమీర్పేట్ నర్సింహ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి నర్సింహ రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు.షమీర్పేట్ నర్సింహ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు

## మాజీ ప్రధానమంత్రి, బహుభాషా కోవిదుడు, రచయిత, ఆర్థిక సంస్కరణల పితామహుడు పీవీ

**హైదరాబాద్ నవభూమి జూన్ 27:** భారతరత్న పి.వి. నరసింహారావు జయంతి సందర్భంగా ఆయనను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. ప్రధానిగా విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడంలోనూ, అన్ని రంగాల్లో ఆర్థిక సంస్కరణలతో దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత పి.వి.నరసింహారావుకు దక్కుతుందని ముఖ్యమంత్రి కొనియాడారు. నాడు పీవీ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే నేడు భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు దోహదపడుతున్నాయని అన్నారు. విద్యా వ్యవస్థలో వినూత్న విధానాలు ప్రవేశ పెట్టారని, నవోదయ విద్యాలయాలు పీవీ హయాంలోనే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా సర్వేల్ రెసిడెన్షియల్ స్కూల్ నెలకొల్పి గురుకుల విద్యకు తొలి అడుగులు వేశారన్నారు. పీవీ స్ఫూర్తితోనే రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడంతో పాటు, ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం సంకల్పించదన్నారు. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు

## దేశ ప్రయోజనాలను అమెరికాకు తాకట్టు పెడుతున్న
# నరేంద్రమోదీ విధానాలపై ఉద్యమిద్దాం

- ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జూలై 2న ఛలో అమెరికా రాయబార కార్యాలయ ముట్టడి
- ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్య ప్రసాద్




**ఉప్పల్ -నవభూమి:** భారత దేశ ప్రయోజనాలను,ప్రతిష్టను అమెరికాకు తాకట్టు పెడుతున్న నరేంద్రమోదీ విధానాలపై ఉద్యమించాలని, భారతీయులపై అమెరికా దుర్మార్గపు చర్యలను ఆపాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) మేడిపల్లి మండల సమితి ఆధ్వర్యంలో జూలై 2న ఛలో అమెరికా రాయబార కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి పిలుపుణిస్తున్నట్లు మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్య ప్రసాద్ తెలిపారు.ఈ ముట్టడి కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను బోడుప్పల్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ నరేంద్రమోదీ విధానాలు దేశానికి ప్రమాదకరమని, దేశాన్ని తిరోగమన దిశలో తీసుకెళ్లే విధానాలను అనుసరిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు వత్తాసు పలుకుతూ దేశ సార్వభౌమత్వాన్ని,ప్రతిష్టను నష్టపరిచే చర్యలను దేశ పౌరులు తిప్పికొట్టాలని వారు అన్నారు.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల భారత్-పాక్ యుద్ధాన్ని తానే ఆపానని చెప్పడం చూస్తే, మన దేశ ప్రతిష్టను మోడీ తాకట్టు పెట్టాడనడానికి ప్రత్యక్ష నిదర్శనమన్నారు. మోడీ ట్రంప్ మాటలను సైతం ఖండించలేదని వారు అన్నారు.భారత పౌరులపై అమెరికా దుర్మార్గంగా వ్యవహరించడాన్ని అభ్యంతరం చెప్పడంలో విఫలమవడం ద్వారా మరోసారి తన క్రూరమైన వైఖరిని బహిర్గతం చేసిన మోడీ ప్రభుత్వం మౌనం వహించడం సిగ్గుచేటన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారతీయ ప్రయోజనాలను కాపాడతామని గొప్పలు చెప్పుకునే కేంద్ర ప్రభుత్వం వాస్తవానికి, ఇటువంటి కఠినమైన బహిష్కరణ చర్యల నేపథ్యంలో తన సొంత ప్రజలకు కనీస గౌరవాన్ని అందించడంలో మోడీ ప్రభుత్వం,విఫలమైందన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా ముందు లొంగిపోయారని మండిపడ్డారు. "మోదీ అమెరికా,సందర్శించినప్పుడల్లా కోట్లాది రూపాయలు ప్రచారం కోసం ఖర్చు చేస్తారు.హౌడీ మోడీ', 'నమస్తే ట్రంప్'వంటి ప్రజా దుర్వినియోగ కార్యక్రమాలు చేపడుతున్నారే తప్ప, భారత దేశంలో యువతకు అవసరమైన నిర్దిష్ట ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించడం లేదని వారు ధ్వజమెత్తారు. ట్రంప్ ను ప్రపంచ అధ్యక్షుడుగా చేసేందుకే మోడీ విదేశీ పర్యటనలు చేస్తున్నారని ఆరోపించారు. మోడీ, ట్రంప్ వల్ల ఆయా దేశాలకు ఒరిగిందేమి లేదని వారు ఉద్ఘటించారు.అందుకే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో అమెరికా రాయబార కార్యాలయ ముట్టడి కార్యక్రమానికి,పిలుపునిచ్చామని,రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున యువజన సంఘ శ్రేణులు పాల్గొంటారని వారు తెలిపారు.ఈ విడుదల కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మేడిపల్లి మండల అధ్యక్ష కార్యదర్శి నాగరాజ్, మణిదీప్,జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్,మేడిపల్లి మండల సమితి నాయకులు కౌశిక్, మొన్న,సాత్విక్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 27:** హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో 11 కోట్ల 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన నూతన 50 పడగల మాతా, శిశు ఆరోగ్య కేంద్రం ప్రారంభించి, 82 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 250 పడకల ప్రభుత్వ వైద్యశాల నిర్మాణ పనుల శంకుస్థాపన మరియు 77 కోట్ల 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో కొత్తపల్లి నుండి హుస్నాబాద్ 2 వరుసల రహదారిని ప్యాకేజ్ 2 ద్వారా 4 వరుసలుగా అభివృద్ధి పరిచే పనుల శంఖుస్థాపన చేసిన రాష్ట్ర వైద్య, ఆరోగ్య %ద% కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మాత్యులు శిలారపు దామోదర రాజనర్సింహ రాష్ట్ర వ్యవసాయ, సహకార చేనేత శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర రోడ్లు భవనములు సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కే. హైమావతి గారు, జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి గారు తదితరులు.

## పంచాయతీరాజ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 27:** ఈనెల 27న పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారానికై" చలో పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం "ముందు ధర్నా శనివారం నాడు నిర్వహించారు

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) పిలుపుమేరకు ఈనెల 27న పంచాయతీ రాజ్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్ణయించడం జరిగినది గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు గత రెండు నెలలు నుండి ఆగిపోయిన వేతనాలు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని జీవో నెంబర్ 51 సవరించాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటసఇవ్వాలని సంఘం నేతలు కోరారుఇన్సూరెన్స్ సౌకర్యాన్ని 15 లక్షలకు అమలు చేయాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోరుతూ "చలో పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా ను యూనియన్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులతో సహా రాష్ట్రంలోని పంచాయతీ ఉద్యోగ కార్మికులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు గ్యార పాండు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ గౌరవాధ్యక్షులు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చాగంటి వెంకటయ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు సుధాకర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, దంతాల మండలం నేతలు యా కన్నా తో పాటు పలు సంఘాల నేతలు పాల్గొన్నారు

# పాపన్న గీత కార్మిక సంఘం నల్లగొండ సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులు ఒంగోలు సుమలత గౌడ్





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 27:** సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం సాంస్కృతిక విభాగం నల్లగొండ జిల్లా అధ్యక్షురాలుగా ఒంగోలు సుమలత గౌడ్ ని నియమించడం జరిగింది సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు గిల కత్తుల రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో నియామక పత్రం అందజేసి వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు జనగం రవీందర్ గౌడ్ గారు మారవుని అంజయ్య గౌడ్ పంతంగి వెంకన్న తదితరులు పాల్గొనడం జరిగింది

# అర్హులైన లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని ఏఎస్ఓ సంధ్యను కోరిన కాంగ్రెస్‌నేతలు



**ఉప్పల్ -నవభూమి:** అర్హులైన లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని ఉప్పల్ ఏఎస్ఓ సంధ్యను కోరిన తవిడబోయిన గిరిబాబు, రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,సుర్వి మురళి గౌడ్ ఉప్పల్ ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ,పబ్బోజు బిక్షపతి చారి,విశ్వకర్మ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.

# ఎంపి ఈటల రాజేందర్‌ను ఆహ్వానించిన ఆర్యవైశ్య సంఘం

**కుత్బుల్లాపూర్ -జూన్ 27:(నవభూమి ప్రతినిధి)** ఎంపీ ఈటల రాజేందర్ ను ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించిన మండల ఆర్యవైశ్య కార్యవర్గ సభ్యులు తెలంగాణ ప్రెస్ రిపోర్టర్ శ్రీనివాస్ మహాదేవపురంలో రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి ఆహ్వానం పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి వారితోపాటు మురళీకృష్ణ ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా కోశాధికారి పవన్ గుప్తా జగదీష్ గుప్తా ప్రభాకర్ గుప్తా వేణుగుప్తా పాల్గొన్నారు



# నేటి నుండి నగర వాసులుకు అందుబాటులోకి రానున్న పీజేఆర్ ఫ్లై ఓవర్

■ ఔటర్ రింగ్ రోడ్డు నుండి జనార్ధన్ రెడ్డి ( శిల్పా లే ఔట్ రెండో ఫేస్) ఫ్లైఓవర్ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభం

■ ఇక ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవు!





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 27:** ఔటర్ రింగ్ రోడ్డు నుండి కొండాపూర్ వరకు చేపట్టిన పి జె ఆర్ ఫ్లై ఓవర్ నేడు శనివారం ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే, హైదరాబాద్ ప్రజలకు, ముఖ్యంగా ఐటీ కారిడార్‌లో ప్రయాణించే వారికి ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. ఔటర్ రింగ్ రోడ్ ఓ ఆర్ ఆర్ నుండి కొండాపూర్ వరకు అత్యాధునిక మల్టీ-లెవల్ ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి అయిన నేపథ్యంలో జూన్ 28న రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ ఫ్లైఓవర్‌ను ప్రారంభిస్తారు. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే, గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుంది మరియు ప్రయాణ సమయం కూడా ఆదా అవుతుంది.

**ప్రాజెక్ట్ వివరాలు:**

ఈ ఫ్లైఓవర్‌ను వ్యూహాత్మక రహదారి అభివృద్ధి కార్యక్రమం ఎస్ ఆర్ డి పి కింద రూ. 182.72 కోట్ల వ్యయంతో నిర్మించారు. ఇది 1.2 కి.మీ పొడవు మరియు 24 మీటర్ల వెడల్పుతో ఆరు లేన్‌లతో ఉంటుంది. దీని ప్రత్యేకత ఏమిటంటే ఇది ఇప్పటికే ఉన్న రెండు ఫ్లైఓవర్లపై నిర్మించిన మూడవ-స్థాయి నిర్మాణం. క్రింద గచ్చిబౌలి జంక్షన్ ఫ్లైఓవర్ ఉంది, దాని పైన శిల్పా లేఅవుట్ ఫేజ్ 1 ఫ్లైఓవర్ ఉంది ఇప్పుడు దాని పైన ఫేజ్ 2 ఫ్లైఓవర్ నిర్మించబడింది.

ప్రయాణికుల ట్రాఫిక్ కష్టాలు పరిష్కారమవుతాయి ఈ ఫ్లైఓవర్ గచ్చిబౌలి జంక్షన్ వద్ద తీవ్రమైన ట్రాఫిక్ సమస్యను చాలా వరకు తగ్గిస్తుంది.

మెరుగైన కనెక్టివిటీ:లి ఓ ఆర్ ఆర్ నుండి కొండాపూర్ మరియు హఫీజ్‌పేట్ మార్గాలకు వెళ్లే వాహనాలకు ఇది చాలా అనుకూలంగా ఉంటుంది. ఇది హైటెక్ సిటీ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌కు మెరుగైన కనెక్టివిటీని అందిస్తుంది. ప్రయాణ సమయాన్ని ఆదా చేయడంతో పాటు, మీరు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకోకుండా చేరవలసిన గమ్యస్థానాలను వేగంగా చేరుకోవచ్చు.

కొండాపూర్ ప్రాంతం నుండి, శంషాబాద్ విమానాశ్రయం అక్కడి నుండి కొండాపూర్ ప్రాంతాలకు గచ్చిబౌలి వద్ద ఎటువంటి ట్రాఫిక్ జామ్‌లు లేకుండా నేరుగా చేరుకోవచ్చు.

ఈ ఫ్లైఓవర్ ప్రారంభం హైదరాబాద్ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఒక ముఖ్యమైన అడుగు అవుతుంది.

హైదరాబాద్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు ఎస్ ఆర్ డి పి పెద్ద పునాది వేసిన నేపథ్యంలో, ఈ ప్రాజెక్ట్ ద్వారా 23వ ఫ్లైఓవర్ అందుబాటులోకి రానుంది. ఎస్ ఆర్ డి పి ద్వారా ఫ్లైఓవర్లు చేపట్టినా, నగరంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా నిర్ణీత సమయంలో నేరుగా గమ్యస్థానానికి చేరుకోవచ్చు.

ఎస్ ఆర్ డి పిద్వారా చేపట్టిన మొత్తం 42 పనులలో 37 పనులు ఈ ఫ్లైఓవర్‌తో పూర్తయ్యాయి. ఫలక్‌నుమా రైల్వే ఓవర్ బ్రిడ్జి మరియు శాస్త్రిపురం ఆర్ ఓ బిపనుల రైల్వే భాగాన్ని రెండు మూడు నెలల్లో పూర్తి చేయాలని కమిషనర్ ఆర్.వి. కర్ణన్ లక్ష్యంగా పెట్టుకుని రైల్వే అధికారులను కోరారు. జూలై చివరి నాటికి ఫలక్‌నుమా ఆర్ ఓ బిపనులను, ఆగస్టు చివరి నాటికి శాస్త్రిపురం ఆర్ ఓ బి పనులను పూర్తి చేయాలని కమిషనర్ వారికి లక్ష్యంగా నిర్దేశించారు. ఈ రెండు ఆర్‌ఓబిలు పూర్తయితే, 39 ఎస్ ఆర్ డి పి పనులు పూర్తవుతాయి. వాహనదారులు ఈ ప్రాంతంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రయాణించవచ్చు.

సిటీ ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా నేపథ్యంలో రాష్ట్రానికి నేతృత్వం వహిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ గుర్తింపుకు తీసుకురావడానికి మౌలిక సదుపాయాలకు పెద్ద పునాది వేశారు. గతంలో జిహెచ్‌ఎంసికి ఇచ్చిన హామీ ప్రకారం, నగర అభివృద్ధికి నిధులు మంజూరు చేయబడ్డాయి. జిహెచ్‌ఎంసి ఆర్థిక ఇబ్బందుల నుండి ఉపశమనం పొందుతోంది. ప్రజా పాలన ప్రభుత్వం కింద, నగర అభివృద్ధి కోసం రూ. 7032 కోట్ల వ్యయంతో 58 పనులను %ఎ% సిటీ ద్వారా చేపట్టనుంది. వీటిలో 28 ఫ్లైఓవర్లు, 13 అండర్‌పాస్‌లు, 4 ఆర్ ఓ బిలు, 03 రైల్వే అండర్‌బ్రిడ్జిలు మరియు 10 రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని ప్రతిపాదించబడ్డాయి. ఈ పనులు టెండర్ దశలో పూర్తయ్యాయి మరియు ఒప్పంద దశలో ఉన్నాయి. ఈ పనులలో కొన్ని త్వరలో ప్రారంభం కానున్నాయి.

# జూలై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**ఘట్కకేసర్ - జూన్ 27:(నవభూమి ప్రతినిధి)** ఘట్కేసర్ మున్సిపల్ కమిషనర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఎం సిఐటియు నాయకులు , నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ రాజేష్ ని జులై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై కమిషనర్ కి సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది , సిఐటియు నాయకులు చింతల యాదయ్య మండల కార్యదర్శి ఎన్ సబిత మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్వతంత్ర పూర్వము పోరాడి సాధించుకున్న లేబర్ కోడ్లను కుదించి ఇప్పుడు నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయాలని ఈ బీజేపీ ప్రభుత్వం పార్లమెంటులో ఒక చట్టం తీసుకొని వచ్చింది దీనికి వ్యతిరేకంగా వచ్చే జూలై 9 వ తారీఖున దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపునివ్వడం జరిగింది ఎనిమిది గంటలకు ఉన్న పని దినాలను 12 గంటలకు పొడిగించాలని అని 20 మందిలో ఉన్న కార్మికులు గతంలో యూనియన్లు ఉన్న ఏర్పాటు చేసుకునే అవకాశం ఉండేది కానీ ఇప్పుడు కొత్త చట్టంలో 50 మందికి తక్కువ కార్మికులు ఉంటే యూనియన్ ఏర్పాటు చేసుకునే అవకాశం లేకుండా చేసింది ప్రతి కార్మికుడికి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని చట్టం చెబుతుంటే ఈ బీజేపీ ప్రభుత్వం కనీస వేతనం అమలు చేయలేకపోతుందిమున్సిపాలిటీలలో కార్మికులు అనేక సంవత్సరాల నుంచి మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఇప్పటికీ మున్సిపాలిటీ నిబంధన ప్రకారంగా కొత్తగా మున్సిపాలిటీలో విలీనమైన గ్రామపంచాయతీలో పనిచేసిన కార్మికులకు మున్సిపాలిటీ కనీస వేతనం అమలు కావడం లేదు పై అధికారులకు మొర పెట్టుకున్న రేపు మాపు అని చెబుతున్నారు తప్ప అది ఆచరణలోకి రావడం లేదు పార్టీలు మారిన పాలకులు మారిన మా నుదుటి రాతలు మారటం లేదు అని మున్సిపల్ కార్మికుల ఆవేదన చెందుతున్నారు అని అన్నారు గతంలో గ్రామ పంచాయతీలో పనిచేసినటువంటి కార్మికులకు వెంటనే మున్సిపాలిటీ జీతాలు ఇవ్వాలని ఈ జీతాలు కూడా ప్రతి నెల 5వ తారీఖు లోపు కార్మికుల ఖాతాలో జమ చేయాలి అని డిమాండ్ చేశారు సోదరీ సోదరులారా జులై 9న జరగబోయే సమ్మెలో అన్ని రంగాల కార్మికులు మున్సిపాలిటీ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు భవన నిర్మాణ కార్మికులు క్యాబ్ డ్రైవర్లు డీసీఎం ఆటో డ్రైవర్లు కంపెనీలలో పని చేసే కార్మికులు రోజువారి కూలీలు ఈ సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొని ఈ కేంద్రంలో పరిపాలిస్తున్నటువంటి బిజెపి ప్రభుత్వాన్ని దానికి మద్దతు ఇస్తున్న మిత్రపక్ష పార్టీలను ఎండగట్టి మన హక్కులను మనం సాధించుకోవాలని పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని వారు కార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో, ట్రాన్స్పోర్ట్ యూనియన్ కార్యదర్శి కడమంచి యాదగిరి మున్సిపల్ యూనియన్ నాయకులు దానయ్య ఆంజనేయులు శారద లక్ష్మి బాలరాజు తదితరులు పాల్గొన్నారు



# రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్స్ నూతన అసిస్టెంట్ గవర్నమెంట్ ఫీల్డర్‌గా రామగళ్ళ వెంకటేష్ నియామకం



రాజేంద్రనగర్ నవభూమి ప్రతినిధి- శుక్రవారం శంషాబాద్ మండల పరిధిలో చిన్న గోల్కొండ గ్రామానికి చెందిన రామగాళ్ల వెంకటేష్ కు రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్స్ నూతన అసిస్టెంట్ గవర్నమెంట్ ఫీల్డర్ గా నియామకం ఉత్తీర్ణులు జారీ చేయడం పట్ల అడ్వకేట్ ఉద్యోగులు అసం వ్యక్తం చేశారు చిన్న గోల్కొండ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని విద్యలో ఉన్నత లక్ష్యాలలో ఎంచుకొని చదువుపై ఏకగ్రత పెంచుకొని పేదరికాన్ని అధిగమించి విద్యలో భవిష్యత్తులో ఉజ్వలమవుతుంది నూతన రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్స్ అసిస్టెంట్ గవర్నమెంట్ ఫిల్టర్ గా రామగళ్ళ వెంకటేష్ ను నియమించడంతో అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో రాజేంద్రనగర్ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్స్ అసిస్టెంట్ గవర్నమెంట్ ఫీల్డర్ గా నియమించడం ప్రతి ఒక్కరి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అభివృద్ధి పథంలో నడిపించడానికి వినియోగదారులకు పారదర్శక సేవలు అందించడానికి కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో అడ్వకేట్ తదితరులు పాల్గొన్నారు

# సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డిని కలిసిన జీడిమెట్ల లక్ష్మి గంగా ఎన్ క్లైవ్ సంఘం సభ్యులు



కుత్బుల్లాపూర్- జూన్ 27 (నవభూమి ప్రతినిధి) నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో జీడిమెట్ల గ్రామ ప్రజలు లక్ష్మి గంగా ఎనక్లేవ్ సంక్షేమ సంఘ ప్రతినిధులు ఈరోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసికుత్బుల్లాపూర్నియోజకవర్గం132 డివిజన్ లోని వెన్నెలగడ్డలో గల సెంట్ ఆంథోని స్కూల్ నుండి వెన్న చెరువు కట్ట, జీడిమెట్ల గ్రామం మీదుగా లక్ష్మీ గంగా ఎనక్లేవ్ వరకు నూతనంగా 60 ఫీట్ల రోడ్డు మంజూరు అయిందని జిహెచ్ఎంసి వారు ఇచ్చిన నోటీసులను పురస్కరించుకొని రోడ్డు నిర్మాణం జరిగినచో అనేక ఆస్తి నష్టమై ఎంతోమంది ఇల్లు కూల్చ ద్రాయాల్సి వస్తుంది ఇది ప్రజలకు చాలా ఇబ్బందులు కలిగించే అంశం నూతనంగా జిహెచ్ఎంసి వాళ్లు ఇచ్చిన నోటీసులకు వ్యతిరేకంగా రోడ్డును రద్దు చేయాలనీ జరిగినది. అనంతరం ఈ విషయం పై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రావణ్ కుమార్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కౌశిక్, ఆర్గనిసింగ్ సెక్రటరీ రమణ రెడ్డి, రాఘవేందర్ రావు , సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాన్సూన్ స్పెషల్ డైవ్‌ల్లో పాల్గొన్న రావుల శేషగిరి

కుత్బుల్లాపూర్ - జూన్ 27:(నవభూమి ప్రతినిధి) గాజులరామారం డివిజన్ పరిధిలో మాన్సూన్ స్పెషల్ డ్రైవ్ గ్యాంగ్ వర్క్ లో పాల్గొన్న బిజెపి నాయకులు



గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# లూయిస్ బ్రెయిల్ భవనానికి కుర్చీలు,వాటర్ ఫిల్టర్, విద్యార్థులకు బహుమతులు ప్రధానం






కుత్బుల్లాపూర్ - జూన్ 27:(నవభూమి ప్రతినిధి) హెలెన్ కెల్లర్ జయంతి ఉత్సవాల సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్ ఆధ్వర్యంలో .లూయిస్ బ్రెయిలీ భవనంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ సురేష్ రెడ్డి నార్త్ సిటీ స్కూల్ కరస్పాండెంట్ వెంకటేష్ ముదిరాజ్ బ్రైట్ కాన్సెప్ట్ కరస్పాండెంట్ వినోద్ లైన్స్ క్లబ్ వారు టి రాజేంద్రప్రసాద్ డిస్ట్రిక్ట్ గవర్నర్ , వీరి ద్వారా లూయిస్ బ్రెయిలీ భవనంకు 50 కుర్చీలు వాటర్ ఫిల్టర్ అందించారుచల్లా శ్రీనివాస్ రెడ్డి
రిటైర్డ్ జడ్పిహెచ్ఎస్ హెచ్ఎం వెంకటేశ్వర్లు .సూరారం కాలనీ హై స్కూల్ హనుమంతరావు ఆంగ్ల ఉపాధ్యాయుడు పుస్తక రచయిత వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్ వారి ఆధ్వర్యంలో ఇటీవల జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో ఉత్తీర్ణత అయినటువంటి ఎస్ ఎస్ సీపూర్తి చేసుకున్న నలుగురు విద్యార్థులకు దామోదర్ రెడ్డి జ్ఞాపకార్థం చెక్కుల పంపిణీ మరియు 1 తరగతి నుండి 9వ తరగతి వరకు పాస్ అయినటువంటి విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ బ్లైండ్జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్ గౌడ్ శ్రీహరి వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజేబుల్ సంఘ సభ్యులు అధ్యక్షులు అంజయ్య గౌడ్ కార్యదర్శి నరేందర్ రెడ్డి సత్యం వెంకటరామయ్య శేఖర్ గౌడ్ ఆంజనేయులు రమ యు అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# జీ తెలుగులో సూపర్ హిట్ సినిమా 'తండేల్

■ ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు!

వరంగల్, 27 జూన్ (నవభూమి): వారం వారం సరికొత్త సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు ఈ వారం మరో సూపర్ హిట్ సినిమాతో మీ ముందుకు రానుంది. థియేటర్లో ప్రేక్షకులను ఆకట్టుకున్న సూపర్ హిట్ మూవీ 'తండేల్' ని ఈ వారం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందిస్తోంది. నాగచైతన్య, సాయిపల్లవి జంటగా నటించిన చక్కని ప్రేమకథ 'తండేల్' ఈ ఆదివారం (జూన్ 29) సాయంత్రం 6 గంటలకు జీ తెలుగులో మాత్రమే!
చందూ మొండేటి దర్శకత్వంలో బన్నీవాసు నిర్మించిన 'తండేల్' సినిమా ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్పై రూపొందింది. ఈ సినిమా 2018లో శ్రీకాకుళం చేపల వేటగాళ్ల జీవితాల్లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కింది. మనసుని హత్తుకునే ప్రేమకథతోపాటు యాక్షన్, దేశభక్తి నేపథ్యంలో రూపొందిన ఈ సినిమా కథ రాజు (నాగ చైతన్య) అనే చేపల వేటగాడు, అతని బాల్య స్నేహితురాలు సత్య (సాయి పల్లవి) జీవితాలతో ముడిపడి ఉంటుంది. ఒక భయంకర తుఫాను కారణంగా రాజు వెళ్లిన బోటు విదేశీ జలాల్లోకి చేరడంతో అతను పాకిస్థాన్ అధికారుల చేతిలో బందీ అవుతాడు. పాకిస్థాన్ నుంచి రాజు ఎలా తిరిగి వచ్చాడు? రాజుని విడిపించడానికి సత్య ఏం చేసింది? అనే ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే ఈ ఆదివారం జీ తెలుగులో ప్రసారమయ్యే 'తండేల్' సినిమా చూడాల్సిందే!
ఈ సినిమాలో నాగ చైతన్య తన కెరీర్‌లోనే అత్యుత్తమ నటనను ప్రదర్శించగా,




సాయి పల్లవి నటన ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది. నాగచైతన్య, సాయిపల్లవి ప్రధానపాత్రల్లో నటించగా, పృథ్వీరాజ్, కల్పలత, కరుణాకరన్ ఇతర ముఖ్యపాత్రల్లో నటించారు. ఈ ఆదివారం ప్రసారమయ్యే 'తండేల్' సినిమాని కుటుంబసమేతంగా మీ జీ తెలుగు వేదికగా తప్పకుండా చూడండి! అంతేకాదు, జీ తెలుగు తన ప్రేక్షకులకు అదిరిపోయే బహుమతులు గెలుచుకునే అవకాశం కల్పిస్తోంది. తండేల్ మూవీ వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ సందర్భంగా రేడియో సిటీతో కలిసి 'జీ తెలుగు-రేడియో సిటీ తండేల్ కాంటెస్ట్'ని రన్ చేయబోతోంది. శ్రోతలు ఈ కాంటెస్ట్లో పాల్గొనాలంటే సాయంత్రం జూన్ 24 నుండి 28 వరకు సాయంత్రం 7 నుంచి 8 గంటల సమయంలో రేడియో సిటీలో తండేల్ సినిమా గురించి ఆర్జే అడిగే ప్రశ్నలకు 9586060601 వాట్సాప్ ద్వారా సమాధానాలు పంపించాలి. ఈ కాంటెస్ట్లో గెలుపొందిన విజేతలను జూన్ 29న సాయంత్రం 6 గంటల నుంచి తండేల్ సినిమా ప్రసార సమయంలో ప్రకటిస్తారు. ఇంకెందుకు ఆలస్యం.. మీరూ పోటీలో పాల్గొనండి, అదిరిపోయే బహుమతులు గెలుచుకోండి!

# గణేష్ గడ్డ వద్ద అండర్‌పాస్ బ్రిడ్జి కోసం ఎంపీ రఘునందన్ రావుకు వినతి

పఠాన్‌చెరు - జూన్ 27 (నవభూమి ప్రతినిధి) పటాన్‌చెరు మండలం రుద్రారం గణేష్ గడ్డ దేవాలయం వద్ద జాతీయ రహదారి విస్తరణలో భాగంగా చేపడుతున్న ఫ్లైఓవర్ నిర్మాణంతో భక్తులకు కలిగే ఇబ్బందులను నివారించేందుకు దేవాలయం సమీపంలో అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించాలని స్థానిక రుద్రారం నాయకులు, గ్రామస్తులు మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావును కోరారు. హైదరాబాదులోని ఎంపీ నివాసంలో ఆయనను కలిసిన స్థానిక నాయకులు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు.
గణేష్ గడ్డ దేవాలయం వద్ద ప్రస్తుతం జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఫ్లైఓవర్ నిర్మాణంతో భక్తులు గుడికి చేరుకోవడానికి ఇబ్బందులు పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు దేవాలయం సమీపంలోనే అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణం అత్యవశ్యకమని నాయకులు ఎంపీకి వివరించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో మెదక్ ఎంపీ రఘునందన్ రావు సానుకూలంగా స్పందించారు. అక్కడ అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మాణం జరిగేలా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారని స్థానిక నాయకులు తెలిపారు.



ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ ఎంపీటీసీ హరిప్రసాద్ రెడ్డి, బలరాం, ప్రభు,నందీశ్వర్,రాజేష్, ఆంజనేయులుతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పూరి జగన్నాథ్ రథయాత్రలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** బొల్లారం మున్సిపల్ పరిధిలోని వైయస్సార్ కాలనీలో గల పూరి జగన్నాథ్ ఆలయంలో ఆషాడ మాసం సందర్భంగా స్వామివార్లను మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, కాంగ్రెస్ నాయకులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు నాయకులతో కలిసి పూరి జగన్నాథుడి రథయాత్రలో పాల్గొన్నారు. జై జగన్నాథ్ నినాదాలతో వీధులన్నీ మార్మోగిపోయాయి. అంగరంగ వైభవంగా మున్సిపల్ వీధుల్లో నిర్వహించిన రథయాత్రలో రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ, మున్సిపల్ నాయకులు రమణయ్య, చక్రపాణి, కార్మిక నాయకులు లక్కన్, ఉద్యానంద్, తీవారీ, ధర్మేందర్ యాదవ్, ఉమాకాంత్ జేన, ఆలయ అర్చకులు పరేష్, ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున ప్రజలు, భక్తులు పాల్గొన్నారు

## నూతన కమిషనర్‌ని కలిసిన జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి



**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** బొల్లారం మున్సిపల్ కి కొత్తగా నియమించబడిన నూతన కమిషనర్ బి.కిషన్ ని జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చెసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మునిసిపల్ మాజీ కౌన్సిలర్లు వి.హనుమంత్ రెడ్డి,వి.వేణుపాల్ రెడ్డి,బి.జైపాల్ రెడ్డి,టీ.కిరణ్ కుమార్ రెడ్డి,మన్నే సతీష్ ,వి.బీరప్ప యాదవ్, వి.శ్రీకాంత్ యాదవ్ ,ప్రభు నాయక్ ,మాజీ ఎంపీటీసీలు యాదగిరి గౌడ్,అరూర్ రత్నం, స్థానికులు జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమర్జెన్సీ కాంగ్రెస్ అధికార దాహంతో
# అన్యాయం చేసిన యుగం: అమిత్ షా




**హైదరాబాద్, 27 జూన్ (నవభూమి):** జూన్ 25, 1975 భారత రాజ్యాంగ చరిత్రలో అత్యంత చీకటి రోజు. ఇది కేవలం 'అత్యవసర పరిస్థితి' కాదుబీ ప్రజాస్వామ్యాన్ని అణచివేసిన, అధికార దాహంతో కూడిన కాంగ్రెస్ ప్రయత్నం. జాతీయ భద్రత పేరుతో ప్రజల హక్కులను హరించడమని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఈ కాలంలో భావ ప్రకటన స్వేచ్ఛను నెరేపారు, న్యాయవ్యవస్థను నిశ్శబ్దం చేశారు, పత్రికలను మూగబోసారు. 21 నెలలపాటు ప్రజాస్వామ్య విరుద్ధమైన భయం దేశాన్ని ముంచింది. భారత పౌరులు తమ స్వదేశంలో ఖైదీలయ్యారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు ఈ దినాన్ని 'సంవిధాన్ హత్య దినం'గా పాటించడం ఒక జాతీయ మేల్కొలుపు. అత్యవసర పరిస్థితి నాటికి భూగర్భంలో తలదాచుకుని, మారువేషాలతో ప్రజల్లో చైతన్యం నింపిన యువకుడు, నేడు దేశ ప్రధాని నరేంద్ర మోదీ. ఆయన ప్రజాభిప్రాయానికి ప్రతిరూపంగా ఎదగగా, అమిత్ షా ప్రజాస్వామ్య రక్షకుడిగా నిలిచారు.

అమిత్ షా ప్రసంగం, 'సంవిధాన్ హత్య దినం'లో చేసిన ప్రసంగం, ప్రజాస్వామ్యానికి పునర్నిర్వచనంలా మారింది. ఒకే సంతకంతో రాజ్యాంగాన్ని మసకబారజేయడాన్ని, లక్షల మంది కార్యకర్తల నిర్బంధాన్ని, జర్నలిస్టుల అరెస్టులను, పత్రికల సంపాదకీయ పేజీల ఖాళీ ముద్రణను ఆయన ఉటంకించారు. అసలు ప్రశ్న: దేశం ప్రమాదంలో ఉందా? లేక అధికారపీఠం జారిపోతుందా? చరిత్రే సమాధానం చెబుతోంది %-% ఇది దేశ రక్షణ కాదు, ఒక కుటుంబ పరిరక్షణ ప్రయత్నం. నేడు రాజ్యాంగ రక్షణ పేరుతో మాట్లాడుతున్నవారు, 1975లో దానిని హత్య చేసినవారేనన్నది మర్చిపోవద్దు. ఈ విపత్తు మనకు గుర్తుచేసేది %-% ప్రజాస్వామ్యానికి ఎప్పుడూ అప్రమత్తమైన రక్షకులు అవసరం. ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో, భారత్ వలసవాద ధోరణుల నుంచి విముక్తి వైపు సాగుతోంది. 'నేను' కాదు 'మనం' అనే భావనతో దేశం ముందుకెళుతోంది. ఇది కేవలం రాజకీయ మార్పు కాదు %-% సాంస్కృతిక పునర్జీవన ప్రారంభం.

## త్వరలో 1100 కోట్ల రూపాయల
# సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల పనులకు శంకుస్థాపన

- నూతన పాంట్ల ఏర్పాటుతో చెరువులకు మహర్దశ
- తుది దశలో భూమి కేటాయింపులు
- సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి -** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమృత్ 2.0 పథకంలో భాగంగా పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని ఏడు చెరువుల పరిధిలో 1100 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో వ్యయంతో చేపట్టనున్న సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లకు కోసం భూమి కేటాయింపులు 90% పూర్తయ్యాయని.. అతి త్వరలో ప్లాంట్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం పటాన్ చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జలమండలి ఎస్టిపి విభాగం అధికారులు, ఎమ్మార్వోలు, మున్సిపల్ కమిషనర్లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ నూతన ఎస్టిపి ప్లాంట్లకు సంబంధించి ఎలాంటి వివాదాలకు తావు లేకుండా భూ కేటాయింపులు చేయడం జరిగిందని తెలిపారు.

నియోజకవర్గ పరిధిలోని తిమ్మక్క చెరువు, మేళ్ల చెరువు, ఉసికే బావి, ఇక్రిసాట్, గండిగూడెం, బచ్చు గూడెం, అమీన్ పూర్ పరిధిలోని చెరువుల సమీపంలో సీవేరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల ఏర్పాటుకు 1100 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. అమీన్ పూర్ పరిధిలో ఏర్పాటు చేయనున్న ఎస్టిపి కోసం ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా స్థల కేటాయింపులు చేయబోతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 25 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 35 శాతం, 40% సంభందిత కాంట్రాక్టర్ కు బి ఓ టి పద్ధతిలో నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా చెరువులు, కాలువలను మురుగు నీరు, కాలుష్యం బారి నుండి సంరక్షించుకోవడంలో ప్లాంట్ల ఏర్పాటు కీలక పాత్ర పోషించనుందని తెలిపారు. ఈ సమావేశంలో జలమండలి ఎస్టిపి విభాగం చీఫ్ జనరల్ మేనేజర్ పద్మజ, అమీన్ పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, జిన్నారం మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, తహసీల్దారులు,మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు

# జేఎన్టీయూ గ్లోబల్ ఆలుమ్ని మీట్ 2025, డైమండ్ జూబిలీ పోస్టర్ ఆవిష్కరణ

- ప్రపంచవ్యాప్తంగా ఉన్న జేఎన్టీయూ పూర్వ విద్యార్థులందరికీ ఆహ్వానం పలికిన యూనివర్సిటీ
- అక్టోబర్ 17,18, 2025 తేదీలలో వేడుకలకు నిర్ణయం






**కూకట్‌పల్లి, జూన్ 27, (నవభూమి ప్రతినిధి) :** జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకల సందర్భంగా గ్లోబల్ ఆలుమ్ని మీట్ 2025 మరియు యూసీఈఎస్‌టీహెచ్ డైమండ్ జూబిలీ సంబరాల అధికారిక పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి వీసీ ఐ. గణపతి రెడ్డి, యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కిషన్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ కే. వెంకటేశ్వరరావు, రెక్టర్ కే. విజయ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జీ.వీ. నరసింహారెడ్డి, వైస్ ప్రిన్సిపల్, డైరెక్టర్ తో పాటు అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్ హాజరయ్యారు. 2023లో విజయవంతంగా జరిగిన గ్లోబల్ ఆలుమ్ని మీట్‌ను కొనసాగింపుగా%ా% మొదట ఈ ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించాలనుకున్నా, నమోదు తక్కువగా ఉండటంతో పూర్వ విద్యార్థుల సూచనల మేరకు అక్టోబర్ 17%-%18 తేదీలకు మార్చారు. ఈసారి వేడుకలకు ప్రత్యేకత ఏంటంటే%ా% యూసీఈఎస్‌టీహెచ్ 60 ఏళ్ల ప్రస్థానాన్ని సాధించింది. విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల్లో 80 శాతం మంది ఇంజినీరింగ్ కాలేజీ నుంచే పట్టభద్రులైనట్టు అధికారులు తెలిపారు. అందుకే డైమండ్ జూబిలీ ఉత్సవాలను గ్లోబల్ ఆలుమ్ని మీట్‌తో కలిపి ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సంయుక్త కార్యక్రమాల పోస్టర్ ఆవిష్కరణ విశ్వవిద్యాలయ గౌరవాన్ని పెంచిందని, ఇది పూర్వ విద్యార్థుల్లో ఆనందోత్సాహాలకు, విద్యా సంస్థతో వారికున్న అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని డైరెక్టరేట్ ఆఫ్ ఆలుమ్ని అఫైర్స్ తెలిపింది. కాగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న జేఎన్టీయూ పూర్వ విద్యార్థులందరికీ ఈ వేడుకలో భాగస్వాములవ్వాలంటూ విశ్వవిద్యాలయం ఆహ్వానం అందజేసింది.

## కమిషనరును సన్మానించిన మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** బొల్లారం మున్సిపల్ నూతన కమిషనర్ గా బి.కిషన్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్లు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఆయన రాకపై సంతోషం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ అభివృద్ధిలో తమ సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని నాయకులు చంద్రారెడ్డి కమిషనర్ తో తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, మున్సిపల్ ఆర్.ఓ నర్సింహులు, మాజీ కౌన్సిలర్లు గోపాలమ్మ, చంద్రయ్య, మున్సిపల్ నాయకులు రమణయ్య, చక్రపాణి, యువజన నాయకులు ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## బల్కంపేట రేణుకా ఎల్లమ్మను :దర్శించుకున్న మాజీ పిసిసి కార్యదర్శి సొంటి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్ - జూన్ 27:(నవభూమి ప్రతినిధి)** ఆషాడమాస బోనాల సందర్భంగా శ్రీశ్రీశ్రీ బల్కంపేట రేణుక ఎల్లమ్మ తల్లిని సతీ సమీపంగా దర్శించుకున్న. మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి . అమ్మవారిని రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకోవటం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్ వి జి నాయుడు పాల్గొనడం జరిగినది.

## ఫీజు బకాయిలు విడుదల చేయండి

### ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహ నాయక్



**మేడిపల్లి, నవభూమి, జూన్ 27-** గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలన్నీ వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరసింహ నాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కోర్స్ పూర్తయిన విద్యార్థులకు ఒరిజినల్ ధ్రువ పత్రాల విషయంలో కాలేజీ యాజమాన్యాలు సహకరించడం లేదు. పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో తెలంగాణలో ఉన్నటువంటి కాలేజీలు స్కూలు బంద్ ప్రకటిస్తామని హెచ్చరించారు.

## స్మశాన వాటిక కోసం రూ.20 లక్షల నిధులు అందించిన ఎమ్మెల్యే

- త్వరలో అందుబాటులోకి బండలగూడ స్మశాన వాటిక
- ఒక కోటి 71 లక్షల రూపాయలతో స్మశాన వాటిక నిర్మాణం
- హిందూ, ముస్లిం, క్రిస్టియన్లకు ఎకరా చొప్పున మూడు ఎకరాల స్మశాన వాటికి నిర్మాణం
- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** పటాన్ చెరు డివిజన్ పరిధిలోని బండలగూడ ప్రజల కోసం బండలగూడలో మూడు ఎకరాల విస్తీర్ణంలో హిందూ, ముస్లిం, క్రిస్టియన్ల కమ్యూనిటీల కోసం ఒక కోటి 71 లక్షల రూపాయల అంచనా వ్యయంతో స్మశాన వాటికలు నిర్మించడం జరిగిందని.. అతి త్వరలో వీటిని అందుబాటులోకి తీసుకొని రావడం జరుగుతుందని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి స్మశాన వాటిక పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండలగూడ ప్రజలకు స్మశాన వాటిక కోసం తరచూ ఇబ్బందులు ఏర్పడుతుండడంతో.. శాశ్వత ప్రాతిపదికన మూడు ఎకరాలను కేటాయించి అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అందించిన నిధులతో పాటు 20 లక్షల రూపాయల సొంత నిధులు స్మశాన వాటిక అభివృద్ధి కోసం వెచ్చించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రతి మతానికి ఎకరా చొప్పున స్థలం కేటాయించి.. అన్ని వసతులు కల్పించామని పేర్కొన్నారు.బండల గూడ పరిధిలో అత్యధికంగా వివిధ రాష్ట్రాలకు చెందిన. పేద, మధ్యతరగతి ప్రజలు జీవనం కొనసాగిస్తున్నారని.. వారి కుటుంబాల్లో ఎవరైనా మరణిస్తే ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అంత్యక్రియలు నిర్వహించుకునేలా వీటిని నిర్మించినట్లు తెలిపారు. అతి త్వరలో వీటిని అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, ఈఈ సురేష్ కుమార్, డిఈ నరేందర్, ఏఈ శివ కుమార్, కాంట్రాక్టర్ వెంకటరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## బొల్లారంలో అంగరంగ వైభవంగా పూరి జగన్నాథుడి రథయాత్ర

- రథోత్సవాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్
- వేల సంఖ్యలో తరలివచ్చిన ఒరిస్సా వాసులు, జగన్నాథుడి భక్తులు
- అన్ని వర్గాల ప్రజలను కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నాం
- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి







**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** పూరి జగన్నాథుడి విశ్వ ప్రసిద్ధ రథయాత్ర పురస్కరించుకుని.. బొల్లారం మున్సిపల్ పరిధిలో గల జగన్నాథుని ఆలయంలో నిర్వహించిన రథయాత్ర కార్యక్రమానికి పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం.. రథయాత్ర కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. వేలాది భక్తుల జయ జయధ్వనుల మధ్య రథయాత్ర ప్రారంభమైంది.

ఈ సందర్భంగా భక్తులనుద్దేశించి ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ. మినీ ఇండియాగా పేరుందిన బొల్లారం మున్సిపాలిటీలోని అన్ని వర్గాల ప్రజలను కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేస్తూ వారి ఆర్థిక అభ్యున్నతికి పాటుపడుతున్నామని తెలిపారు. పూరి జగన్నాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. అన్ని వర్గాల ప్రజల పండుగలను సమ ప్రాధాన్యతతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి, సీనియర్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## సెబీకి డీఆర్‌హెచ్‌పీ సమర్పించిన పైన్ ల్యాబ్స్

**హైదరాబాద్ 27, జూన్ (నవభూమి):** వ్యాపారస్తులు, కన్జ్యూమర్ బ్రాండ్లు, ఆర్థిక సంస్థలు మొదలైన వాటికి సొల్యూషన్స్‌ను అందిస్తూ, డిజిటల్ చెల్లింపుల ద్వారా వాణిజ్యాన్ని డిజిటలీకరిస్తున్న టెక్నాలజీ కంపెనీ పైన్ ల్యాబ్స్ తమ పబ్లిక్ ఇష్యూకి సంబంధించి మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్‌ని (డీఆర్‌హెచ్‌పీ) సమర్పించింది. దీని ప్రకారం రూ. 2,600 కోట్ల విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుండగా, ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) విధానంలో సెల్లింగ్ షేర్‌హోల్డర్లు 14,78,22,225 వరకు షేర్లను విక్రయించనున్నారు. 2024 డిసెంబర్ 31 నాటికి తొమ్మిది నెలల వ్యవధిలో పైన్ ల్యాబ్స్ రూ. 7,531.05 బిలియన్ల స్థూల విలువ చేసే చెల్లింపు లావాదేవీలు, 3.97 బిలియన్ లావాదేవీలను తమ ప్లాట్‌ఫాంల ద్వారా నిర్వహించింది. 2024 డిసెంబర్ 31 నాటికి 9,15,731 మంది మర్చంట్లు, 666 కన్జ్యూమర్ బ్రాండ్లు సంస్థలు, 164 ఆర్థిక సంస్థలు పైన్ ల్యాబ్స్‌కి క్లయింట్లుగా ఉన్నాయి. రెడ్‌సీర్ నివేదిక ప్రకారం తనకు కీలకమైన భారత మార్కెట్లో లావాదేవీల విలువపరంగా క్లోజ్డ్, సెమీ-క్లోజ్డ్ లూప్ గిఫ్ట్ కార్డుల జారీలో కంపెనీ అగ్రగామిగా ఉంది. పబ్లిక్ ఆఫర్ కింద జారీ చేసే షేర్లు, బీఎస్ఈ నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఈ) స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్టవుతాయి. ఈ ఇష్యూకి యాక్సిస్ క్యాపిటల్ లిమిటెడ్, మోర్గాన్ స్టాన్లీ ఇండియా కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, సిటీగ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, జేపీ మోర్గాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, జెఫ్రీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి

# బంగారు మైసమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలి

### మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్- జూన్ 27:) నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని డి.పోచంపల్లి మున్సిపాలిటీ, సారెగూడెంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ దేవస్థానం 6వ వార్షికోత్సవంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేదపండితుల ఆశీర్వచనల మధ్య ఆలయ కమిటీ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించారు.. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాసరెడ్డి, డి.పోచంపల్లి మాజీ కౌన్సిలర్ యం.రాము గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు నాగరాజు, సదానందం, యాదగిరి, మచ్చేందర్ రావు, కొల్తూరు మల్లేష్, శంకర్, రాజు, కె శ్రీశైలం, లక్ష్మీనారాయణ గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్యను పరిష్కారానికి కృషి చేస్తా

**కుత్బుల్లాపూర్ - జూన్ 27:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి శ్రీనివాస్ నగర్ ఫేస్-3 లో మంచినీటి డ్రైనేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్నామని తెలియజేయడంతో కాలనీ వాసులతో కలిసి కాలనీ లో పర్యటించి కాలనీ లో ఉన్న సమస్యల యొక్క వివరాలను అడిగి తెలుసుకొని సమస్యను వెంటనే పరిష్కరించాలని సంబంధిత వాటర్ వర్క్స్ అధికారులను కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు రవి,శ్రవణ్ బోస్, అలివేలు, సంపత్,సురేందర్,సుధాకర్ ,నారాయణ,శ్రీనివాస్ ,చక్రి, ఎశ్వంత్, శివ శంకర్, మహేష్, రామ్మూర్తి, నోముల శ్రీనివాస్, జగన్, రామకృష్ణ, అప్పారావు, అనురాధ, పద్మావతి, నారాయణ, సోను, అనిల్ పాల్గొన్నారు

# టిప్పర్ మీది నుంచి వెళ్లి బాలుడు మృతి:శ్రీ మల్లంపేట్ దారుణం





**కుత్బుల్లాపూర్- జూన్ 27:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్. పోలీసుస్టేషన్ పరిధిలోని .పల్లవి.ఇంటర్నేషనల్ స్కూల్ ముందు రోడ్డు ప్రమాదం. తల్లితో పాటు స్కూల్ కి వెళ్తున్న 1వ తరగతి బాలుడిని ఢీకోట్టి పైనుండి వెళ్లిన టిప్పర్ లారీ.అక్కడిక్కడే మృతి చెంది,నుజ్జునుజ్జైన బాలుడు. ప్రాథమిక దర్యాప్తు లోమృతి చెందిన బాలుడు అభిమాన్ను రెడ్డి గుర్తింపు. బౌరంపేట గీతాంజలి స్కూల్లో ఫస్ట్ క్లాస్ చదువుతున్న బాలుడు. సి.సి ఫుటేజ్ లో నమోదైన ప్రమాదకరమైన సంఘటన. స్థలానికి చేరుకున్న దుండిగల్ పోలీసులు..కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

# పార్కు స్థల కబ్జా నివారణకు

# హైడ్రా కమిషనర్ రంగనాథ్ సత్వర చర్యలు

■ రుక్మిణి ఎస్టేట్‌లో పార్కు స్థలాన్ని రక్షించాలని కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయం ముందు ధర్నా: అధికారులు లేక పోవడంతో గేటుకు వినతిపత్రం



**కుత్బుల్లాపూర్ - జూన్ 27:(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల గ్రామంలోని సర్వే నంబర్లు 218 %ు 214/ూ% పరిధిలోని %ఎఖణూ% లేఔట్లలో .పర్మిట్ నంబర్లు: 4689/%పీ2/ఎ/2000 ు 5945/పీ2/ఎ%/2000) ప్రభుత్వ పార్కు స్థలాన్ని అక్రమంగా కబ్జా చేస్తున్న విషయంపై రుక్మిణి ఎస్టేట్స్ రెసిడెన్షియల్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు కాలనీ అధ్యక్షుడు శేఖర్ హైడ్రా కమిషనర్ శ్రీ రంగనాథ్ కి వినతిపత్రం అందజేశారు. ఈ ఫిర్యాదుపై రంగనాథ్ తక్షణమే స్పందించి, పర్యావరణ పరిరక్షణ, పార్కుల రక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి అంటూ జిహెచ్ఎంసి కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌కు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. హైడ్రా కమీషనర్ కు అసోసియేషన్ తరపున కాలనీ అధ్యక్షుడు శేఖర్ , సభ్యులు స్థానిక వాసులు హైడ్రా కమిషనర్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ పార్కులు ప్రజల హక్కు వాటిని కాపాడటం ప్రభుత్వాధికారుల బాధ్యత," అనే కమిషనర్ వ్యాఖ్య ప్రజల్లో విశ్వాసాన్ని కలిగించింది. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రభుత్వం, అధికారులకు క్రింది విషయాలు మరోసారి విజ్ఞప్తి చేస్తోంది. పార్కు స్థలంలో జరుగుతున్న అన్ని అక్రమ నిర్మాణాలను తక్షణమేనిలిపివేయాలి. నకిలీ పత్రాలతో 1200 గజాల పార్కు స్థలాన్ని 470 గజాలకు మార్చి కబ్జా చేసిన వారిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. పబ్లిక్ పార్క్ కు చెందిన గోడను తిరిగి నిర్మించి, ఆ స్థలాన్ని ప్రభుత్వ హక్కుగా పునరుద్ధరించాలి. పర్యావరణ పరిరక్షణ, ప్రజల ఆరోగ్యానికి పార్కులు అత్యంత అవసరం. అధికారుల ఇటువంటి స్పందన ప్రజాస్వామ్యంలో ప్రజల నమ్మకాన్ని నిలబెడుతుంది.. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆకుల సతీష్ , నల్ల జై శంకర్ గౌడ్ పాల్గొని అసోసియేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చందు, బాలరాం, ఈశ్వర్ రెడ్డితదితరులు కూడా ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. రుక్మిణి ఎస్టేట్స్ రెసిడెన్షియల్ ఓనర్స్అసోసియేషన్ కుత్బుల్లాపూర్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయం,ముందు పార్క్ స్థలం కబ్జాకు నిరసనగా ధర్నా హుడా లేవుట్ పర్మిట్ సంఖ్య 4689/%పీ2/ఎ/2000 ు 5945/పీ2/ఎ%/2000 పరిధిలోని జీడిమెట్ల గ్రామం, సర్వే నెంబర్లు 218 %ు 214/ూ%లో ఉన్న ప్రభుత్వ పార్కు స్థలాన్ని అక్రమంగా కబ్జా చేస్తున్న విషయంపై ఈ రోజు కుత్బుల్లాపూర్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయం ముందు రుక్మిణి ఎస్టేట్స్ రెసిడెన్షియల్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తీవ్ర నిరసన చేపట్టారు. ఉదయం 12 గంటల వరకూ ఏ ఒక్క అధికారికుడు కూడా కార్యాలయానికి హాజరు కానందున అసోసియేషన్ ప్రతినిధులు కార్యాలయ గేట్‌కు తమ వినతిపత్రాన్ని తాళం వేసి గ్రిల్‌కు కట్టిపెట్టారు. ఈ ధర్నాలో కాలనీ అధ్యక్షుడు అప్పల శేఖర్ ,నాగరాజ్ ,రాజేశ్వర్ ,ప్రదీప్ ,నర్సింలు ,వీరబాబు ,కుంట స్వామి ,సంజీవరెడ్డి , నవీన్ అసోసియేషన్ సభ్యులు, ప్లాట్ ఓనర్లు, బీజేపీ సీనియర్ నాయకుడు ఆకుల సతీష్, జీడిమెట్ల డివిజన్ మాజీ అధ్యక్షుడు పులి బలరామ్, నల్ల జై శంకర్ గౌడ్ బీజేపీ అధికార ప్రతినిధి మేడ్చల్ అర్బన్జిల్లా,చందుతదితరులు పాల్గొన్నారు. అధికారులు, ఎమ్మెల్యేలు కబ్జాదారులకు మద్దతు ఇస్తున్నారని ఆరోపిస్తూ నినాదాలు చేశారు. మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ స్వయంగా నిన్న పార్క్ స్థలాన్ని పరిశీలించి పనులు ఆపమని చెప్పిన తరువాత కూడా, కేవలం గంటలోనే అదే ప్రాంతంలో మళ్ళీ తవ్వకాలు చేసి పార్క్ గోడను కూల్చి, ఒక తలుపును ఏర్పాటు చేయడం ప్రభుత్వ ఆదేశాల పట్ల ధిక్కారం చూపుతున్న దారుణ ఉదాహరణగా పేర్కొన్నారు. అసోసియేషన్ తరఫున ప్రభుత్వాన్ని కోరుతున్న డిమాండ్లు తక్షణమే అన్ని అక్రమ నిర్మాణాలు ఆపాలి. నకిలీ పత్రాలతో అక్రమంగా స్థలాలను ఆక్రమించినవారిపై ఫిర్యాదు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. పార్క్ గోడను పునఃనిర్మించి ప్రభుత్వానికి తిరిగి అప్పగించాలి. అసలైన లేఅవుట్ ప్లాన్లను పరిశీలించి, టి ఎస్ బిపాస్ ఎవరైనా ఫేక్ పర్మిట్లు పొందితే అవి రద్దు చేయాలి. . 1200 గజాల పార్కు స్థలాన్ని ఫేక్ డాక్యుమెంట్ ఆధారంగా 470 గజాలకు మార్చుకొని అక్రమంగా కబ్జా చేసినవారిమీదవిచారణజరిపించాలని, చర్యల తీసుకోవాలని కోరుతున్నాంపబ్లిక్ పార్క్‌లను కాపాడాలన్నదే మా లక్ష్యం. కాలనీవాసుల ఆరోగ్యం, వాతావరణం, హక్కుల కోసం చేస్తున్న ఉద్యమం. అధికారుల వెంటనే జోక్యం చేసుకుని పార్క్ స్థలాన్ని రక్షించాలనీ కోరారు






# ఐపీవో కోసం సెబీకి డీఆర్‌హెచ్‌పీ సమర్పించిన హై పర్ఫార్మెన్స్ పాలిమర్

■ ప్యాకేజింగ్ తయారీ సంస్థ మణికా ప్లాస్టెక్ లిమిటెడ్

**హైదరాబాద్ 27, జూన్ (నవభూమి):** డిజైన్ ఆధారిత, ప్రెసిషన్ ఇంజినీర్డ్, రిజిడ్ పాలిమర్ ప్యాకేజింగ్ ఉత్పత్తుల తయారీ సంస్థ మణికా ప్లాస్టెక్ లిమిటెడ్ తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో)కి సంబంధించి మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్‌పీ) దాఖలు చేసింది. ఈ ఇష్యూ కింద రూ. 115 కోట్ల విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుండగా, ప్రమోటర్ సెల్లింగ్ షేర్‌హోల్డరయిన విఆర్‌ఐడిడిఎ హోల్డింగ్ ట్రస్ట్ 1.5 కోట్ల వరకు షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) విధానంలో విక్రయించనుంది. నికుంజ్ మోహన్‌లాల్ కపాడియా, ముంజల్ నికుంజ్ కపాడియా, మిహిర్ నికుంజ్ కపాడియా, ప్రతీక్ నికుంజ్ కపాడియా, మరియు విఆర్‌ఐడిడిఎ హోల్డింగ్ ట్రస్ట్ ఈ సంస్థకు ప్రమోటర్లుగా ఉన్నాయి. ఐపీవో ద్వారా నికరంగా సమీకరించిన నిధులను ప్లాంట్, యంత్రాల కొనుగోలు, నిర్దుష్ట రుణాల చెల్లింపు, ఇతరత్రా కార్పొరేట్ అవసరాల కోసం కంపెనీ వినియోగించుకోనుంది. మణికా ప్లాస్టెక్ లిమిటెడ్ సంస్థ ఎనర్జీ స్టోరేజీ, డెయిరీ, ఆహార ఉత్పత్తులు, రసాయనాలు మొదలైన వివిధ పరిశ్రమలకు ఉత్పత్తులను అందిస్తోంది. వీటిని సంస్థ అంతర్గతంగా రూపొందిస్తోంది. 36 డిజైన్లు విశిష్ట ఇంటలెక్చువల్ ప్రాపర్టీగా నమోదయ్యాయి. వీటిలో రెండింటి రెన్యువల్ కోసం దరఖాస్తు కూడా చేసుకుంది. పెట్ బాటిల్స్, కంటెయిర్లు మొదలైన వాటి తయారీలో ఐఎస్‌బీఎం టెక్నాలజీని ఉపయోగించడంపై కంపెనీ దృష్టి పెడుతోంది. ప్రస్తుతం కంపెనీకి డెహ్రాడూన్, హొసూర్, పానిపట్, ఉనా, దాద్రాలో ఏడు ప్లాంట్లు, అయిదు గిడ్డంగులు ఉన్నాయి. లివ్‌గార్డ్ ఎనర్జీ టెక్నాలజీస్, లూమినస్ పవర్ టెక్నాలజీస్, యునో మిండా, జేఎస్‌డబ్ల్యూ పెయింట్స్ మొదలైన సంస్థలు కస్టమర్లుగా ఉన్నాయి. 2024 డిసెంబర్‌తో ముగిసిన తొమ్మిది నెలల వ్యవధిలో కంపెనీ రూ. 301.75 కోట్ల ఆదాయాన్ని, రూ. 11.69 కోట్ల లాభాన్ని నమోదు చేసింది.

పాంటోమత్ క్యాపిటల్ అడ్వైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజరుగా వ్యవహరిస్తోంది.

# కొలనును కలిసిన ఓబిసేల్ చైర్మన్ గువ్వల రవి,ఓబిసిసేల్ కన్వీనర్ షేక్ బిక్కున్ షా





**కుత్బుల్లాపూర్ - జూన్ 27: (నవభూమి ప్రతినిధి)** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ సెల్ చైర్మన్ గువ్వ రవి ముదిరాజ్ కుత్బుల్లాపూర్ని యోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి గార్లకు ఓబీసీ సెల్ కన్వీనర్ గా షెక్ బిక్కన్ షా ని నియమించిన సందర్బంగా వారికీ ధన్యవాదాలు తెలియజేస్తూ. ఈరోజుకుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మధ్యదాపూర్వకంగా కలవగా హన్మంతన్న శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో నిజాంపేట్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, మహిళ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రటరీ షేక్ రఫీయాబేగమ్, 1వ డివిజన్ జనరల్ సెక్రటరీ నవీన్ కుమార్ పాల్గొన్నారు

# భక్తిశ్రద్ధలతో శోభాయమానంగా ఇస్కాన్ రథయాత్ర

## జగన్నాథుని రథయాత్రలో పాల్గొన్న వేలాది మంది భక్తులు





**కూకట్‌పల్లి, జూన్ 27, (నవభూమి ప్రతినిధి) :** కూకట్‌పల్లి ఇస్కాన్ ఆలయం ఆధ్వర్యంలో జగన్నాథ స్వామి రథయాత్ర శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. హైదర్‌నగర్ నుంచి ప్రారంభమైన రథయాత్ర, నిజాంపేట్, జేఎన్టీయూ, కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి వై జంక్షన్ వరకు శోభాయమానంగా సాగింది. భక్తులు స్వామివారి రథాన్ని లాగేందుకు పోటీపడి తమ భక్తిశ్రద్ధలు చాటారు. ఈ సందర్భంగా ఇస్కాన్ స్వామివారి భజన పాటలకు అనుగుణంగా యువకులు, యువతులు నృత్యాలు చేస్తూ రథయాత్రను మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దారు. వేలాది మంది భక్తులు యాత్రలో పాల్గొని జగన్నాథుని దివ్య దర్శనంతో తృప్తి పొందారు. ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కలగకుండా పోలీస్ శాఖ ముందస్తు ఏర్పాట్లు చేపట్టింది. ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ విభాగాల అధికారులు సమన్వయంతో రథయాత్రను సాఫీగా నిర్వహించారు. భక్తుల సహకారంతో కార్యక్రమం విజయవంతంగా పూర్తయిందని ఇస్కాన్ నిర్వాహకులు తెలిపారు. రథయాత్రలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## ఐపీవో ద్వారా రూ. 5 వేల కోట్లు సమీకరించనున్న

# క్రెడిలా ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

### ■ సెబీకి యూడిఆర్హెచ్పి- దాఖలు

**హైదరాబాద్ 27 జూన్ (నవభూమి):** భారత్ మరియు విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించే భారతీయ విద్యార్థులకు విద్యా రుణాలు అందించే సంస్థ క్రెడిలా ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ తమ ఇనిషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో)కి సంబంధించి యూడిఆర్హెచ్పి-%×% ని సెబీకి సమర్పించింది. దీని ప్రకారం కంపెనీ మొత్తం రూ. 5,000 కోట్ల వరకు నిధులు సమీకరించనుంది. ఇందులో రూ.3,000 కోట్ల వరకు విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుండగా, ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) కింద రూ. 2,000 కోట్ల వరకు షేర్లను విక్రయించనున్నారు. ఒక్కో షేరు ముఖ విలువ రూ. 10గా ఉంటుంది. ఇష్యూ ద్వారా సమీకరించే నిధులను భవిష్యత్ పెట్టుబడి అవసరాల కోసం కంపెనీ వినియోగించుకోనుంది.

ఓఎఫ్ఎస్ కింద కాప్‌వూర్న్ బి.వి. (ప్రమోటర్ సెల్లింగ్ షేర్‌హోల్డరు) రూ. 950 కోట్ల వరకు, అలాగే హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లిమిటెడ్ (ఇతర సెల్లింగ్ షేర్‌హోల్డరు) రూ. 1,050 కోట్ల వరకు విలువ చేసే షేర్లను విక్రయించనున్నాయి. పరిశ్రమ నివేదిక ప్రకారం, 2006లో ప్రారంభమైన క్రెడిలా, ప్రస్తుతం దేశీయంగా అగ్రగామి విద్యారుణాల సంస్థగా కార్యకలాపాలు సాగిస్తోంది. రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్ దాఖలుకు ముందు ప్రీ-ఐపీవో ప్లేస్‌మెంట్ కింద కంపెనీ రూ. 600 కోట్ల నిధులను సమీకరించే అవకాశం ఉంది. ఒకవేళ ప్రీ-ఐపీవో ప్లేస్‌మెంట్ చేపడితే, ఆ మేరకు నిధులు తాజా ఇష్యూ నుంచి తగ్గించబడతాయి.

2024, 2025 ఆర్థిక సంవత్సరాల మధ్య క్రెడిలా ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ నికర రుణాలపరంగా 47.67 శాతం వార్షిక వృద్ధితో భారత్‌లో అత్యంత వేగవంతంగా ఎదుగుతున్న అగ్రగామి విద్యా రుణాల ఎన్‌బీఎఫ్‌సీల్లో రెండో స్థానంలో నిల్చింది. 2025 మార్చి 31 నాటికి రూ. 41,469 కోట్ల నికర రుణాలతో క్రెడిలా భారత్‌లో అతి పెద్ద ఎడ్యుకేషన్ ఆధారిత నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీగా (క్రెడిలా సహా మూడు పోటీ కంపెనీల జాబితాలో) కార్యకలాపాలు సాగిస్తోంది. 2025 ఆర్థిక సంవత్సరంలో రూ. 990 కోట్ల లాభం నమోదు చేసింది. 2024 ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా రూ. 14,089 కోట్ల రుణాలు అందించింది. యాక్సిస్ క్యాపిటల్, సిటీగ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా, గోల్డ్‌మన్ శాక్స్ (ఇండియా) సెక్యూరిటీస్, ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీసెస్ (గతంలో ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ లిమిటెడ్), జెఫ్రీస్ ఇండియా సంస్థలు ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

# కూకట్‌పల్లిలో తప్పిపోయిన బాలుడు ఎర్రగడ్డలో ప్రత్యక్షం

### ■ పోలీసుల అప్రమత్తతతో క్షేమంగా తల్లిదండ్రుల వద్దకు బాలుడు



**కూకట్‌పల్లి, జూన్ 27(నవభూమి ప్రతినిధి):** నగరంలోని కూకట్‌పల్లి ప్రాంతంలో శుక్రవారం ఉదయం ఆరేళ్ల బాలుడు అకస్మాత్తుగా కనిపించకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. స్థానిక సాయి బాలాజీ లేడీస్ హాస్టల్ (అనన్యా ఆసుపత్రి సమీపంలో) వద్ద నివాసముంటున్న ఆర్. రాహుల్ అనే బాలుడు ఉదయం 7 గంటల సమయంలో కనిపించకుండా పోయాడు. తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, కూకట్‌పల్లి పోలీసులు వెంటనే గాలింపు చర్యలు ప్రారంభించారు. అయితే కొద్ది సేపటికే ఓ వ్యక్తి సూచనతో బాలుడు ఎర్రగడ్డ ప్రాంతంలో తిరుగుతూ కనిపించగా, అప్రమత్తమైన స్థానికులు అతడిని సనత్‌నగర్ పోలీస్‌స్టేషన్ కు తీసుకెళ్లారు. తల్లి సంధ్యారాణి ఫోన్ నంబర్ ఆధారంగా తల్లిదండ్రులకు సమాచారం అందించి బాలుడిని వారికి అప్పగించారు. పోలీసులు వెంటనే స్పందించిన తీరుతో బాలుడు సురక్షితంగా కుటుంబ సభ్యులకు చేరినందుకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. కాగా కూకట్ పల్లి అడ్మిన్ ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ...చిన్నపిల్లలు ఈవిధంగా తప్పిపోయే ఘటనలు తరచూ జరుగుతున్నాయని, తల్లిదండ్రులు కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలన్నారు. పిల్లల చేతిలో తల్లిదండ్రుల ఫోన్ నంబర్లు ఉండేలా చూడటం, పిల్లలకు పేరెంట్స్ పేర్లు, చిరునామా, పక్కా ఫోన్ నంబర్ చెప్పడం లాంటివి చేయాలన్నారు. చిన్న పిల్లల్ని ఒంటరిగా రోడ్డుపైకి పంపకూడదన్నారు. పిల్లలు కనిపించకపోతే భద్రతా సీసీటీవీలు ఉండే ప్రాంతాల్లో ముందుగా గమనించి, పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ ఘటనను గమనించి తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, ఏ చిన్న అలసత్వం పెద్ద ప్రమాదానికి దారితీయవచ్చని హెచ్చరించారు. సకాలంలో స్పందించిన సనత్‌నగర్ పోలీసుల చొరవకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. సహాయానికి ఈ నంబర్లను కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ 8712663149, 8712568115 సంప్రదించవచ్చని తెలిపారు.

## రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్

# విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలి

### ■ ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేసేదెప్పుడు

### ■ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్



**మేడిపల్లి, నవభూమి, జూన్ 27-** విద్యాశాఖ సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదీనంలో ఉన్నా నిర్లక్ష్యానికి గురి కావడం విద్యార్థుల పట్ల శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేసిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్.

ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో పుట్ట లక్ష్మణ్ పాల్గొని మాట్లాడారు రాష్ట్రంలో విద్య పేద వారికి అందని ద్రాక్షగా మారిందని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను అంగడి సరుకుగా మార్చాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, హాస్టల్ ఫీజు, బుక్స్ ఫీజు అంటూ లక్షలాది రూపాయలు దోచుకుంటున్నారు. తెలంగాణలో కార్పొరేట్ శ్రీ చైతన్య, నారాయణ ఇతర విద్యాసంస్థలకి విద్యాశాఖ అధికారులు తొత్తులుగా మారారు. ప్రభుత్వ విద్యను ధ్వంసం చేసి పాలకులు చోద్యం చూస్తున్నారు, ప్రభుత్వ విద్యారంగానికి కావాల్సిన నిధులు, నియామకాలు చేపట్టకుండా, మౌలిక వసతులు కల్పించకుండా కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనలు చేస్తామని పుట్ట లక్ష్మణ్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్, ఉపాధ్యక్షులు హరీష్, నాయకులు విద్యాసాగర్, మనోహర్, ఆదిత్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు

# ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జూలై 2న అమెరికా రాయబార కార్యాలయం ముట్టడి

### గోడ పత్రికను ఆవిష్కరించిన ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి సత్య ప్రసాద్




**మేడిపల్లి, నవభూమి, జూన్ 27-** దేశ ప్రయోజనాలను, ప్రతిష్టను అమెరికాకు తాకట్టు పెడుతున్న నరేంద్రమోదీ విధానాలపై ఉద్యమించాలని, భారతీయులపై అమెరికా దుర్మార్గపు చర్యలను ఆపాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో జూలై 2న అమెరికా రాయబార కార్యాలయం ముట్టడికి చేపడుతున్నట్లు తెలిపిన మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్య ప్రసాద్. ముట్టడి కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను బోడుప్పల్ అంబేద్కర్ విగ్రహం వద్ద విడుదల చేశారు. ఈ సందర్భంగా సత్య ప్రసాద్ మాట్లాడుతూ నరేంద్రమోదీ విధానాలు దేశానికి ప్రమాదకరమని, దేశ సార్వభౌమత్వాన్ని, ప్రతిష్టను నష్టపరిచే చర్యలను దేశ పౌరులు తిప్పికొట్టాలని అన్నారు. మోదీ అమెరికా పర్యటనకు కోట్లాది రూపాయలు ప్రచారం కోసం ఖర్చు చేస్తారు తప్ప దేశంలో యువతకు అవసరమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం లేదని ధ్వజమెత్తారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మేడిపల్లి మండల అధ్యక్ష కార్యదర్శి నాగరాజ్, మణిదీప్, జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్, మేడిపల్లి మండల సమితి నాయకులు కౌశిక్, మొన్న, సాత్విక్ పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీరాముల కళ్యాణ మహోత్సవం

### ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్ కుటుంబ సభ్యులు





**కూకట్‌పల్లి, జూన్ 27, (నవభూమి ప్రతినిధి) :** పునర్వసు నక్షత్రం సందర్భంగా కూకట్‌పల్లి వివేకానంద నగర్‌లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బ్రాహ్మణుల మంత్రోచ్చారణల నడుమ నిర్వహించిన ఈ వేడుకకు భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై, రాముల వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నసంతర్పణ ఏర్పాటు చేయడం జరిగింది.

# చిన్నారి వైద్యానికి జేర్కొని రాజు ఆర్థిక సాయం

### ■ మరోసారి గొప్ప మనస్సు చాటుకున్న యువనేత



**ఇబ్రహీంపట్నం, జూన్ 27 (నవభూమి ప్రతినిధి):** అరుదైన గులియన్ బారే సింద్రోమ్ కండరాల బలహీనతతో బాధపడుతున్న ఓ చిన్నారికి ఆర్థిక సాయం అందించి బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు జేర్కొని రాజు మరో సారి గొప్ప మనస్సు చాటుకున్నారు. తన దృష్టికి వచ్చే సమస్యలను పరిష్కరించడంతోపాటు అవసరమున్న అభాగ్యులకు ఆర్థిక సహాయం చేస్తూ అందరి మన్ననలు పొందుతున్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రానికి చెందిన చింతకింద నర్సింహ కుమార్తె తొమ్మిదేళ్ళ హర్షిత అరుదైన గులియన్ బారే సింద్రోమ్ వ్యాధితో బాధపడుతోంది. చిన్నారిని శుక్రవారం పరామర్శించిన జేర్కొని రాజు వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 30 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆందోళన చెందవద్దని, అండగా ఉంటానని చిన్నారి తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. తొమ్మిదేళ్ల చిన్నారికి అరుదైన వ్యాధి సోకడం తనను కలచివేసిందని చెప్పారు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబానికి అండగా ఉంటున్నట్లు తెలిపారు. భవిష్యత్తులను హర్షిత కుటుంబానికి సహాయం చేసేందుకు ముందుంటామని వెల్లడించారు. తమ కుమార్తె వ్యాధి గురించి తెలుసుకొని ఆర్థిక సహాయం చేసిన జేర్కొని రాజుకు హర్షిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జేర్కొని విరేష్, నూకల అశోక్ కుమార్, నేనావత్ జలేందర్, నేనావత్ సతీష్ నాయక్, బంకుల కిశోర్, ప్రసాద్ గౌడ్, వాలేశెట్టి సాయి కుమార్, బుద్ధి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

# హైదర్ నగర్ మెయిన్ రోడ్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం

### ■ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, న్యాయవాది సిందం శ్రీకాంత్





**కూకట్ పల్లి, జూన్ 27 (నవభూమి ప్రతినిధి) :** హైదర్ నగర్ మెయిన్ రోడ్ ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, న్యాయవాది సిందం శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం ఆయన హైదర్ నగర్ మెయిన్ రోడ్డు వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి వద్ద జరుగుతున్న నిర్మాణ పనుల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదర్ నగర్ మెయిన్ రోడ్డు వద్ద రోడ్డు దాటుతూ సుమారు 11 మంది అభాగ్యులు తమ ప్రాణాలు కోల్పోయారన్నారు. గత ఏడు సంవత్సరాలుగా ఈ విషయమే అనేకసార్లు స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి నా కేవలం హామీలకే పరిమితమయ్యారు కానీ ఎలాంటి ఫలితం దక్కలేదన్నారు. సకాలంలో ఫోటో బ్రిడ్జ్ ఏర్పాటు చేయనందున రోడ్డు దాటుతున్న ప్రజలు వందేళ్ళ సంఖ్యలో ప్రమాదాల భారిన పడి కాళ్లు చేతులు విరిగి ఆస్పత్రుల పాలయ్యారన్నారు. వాస్తవానికి 2022 వ సంవత్సరం నాటికే ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ సంబంధించి జేఎన్టీయూ ఇంజనీరింగ్ విభాగములు నిపుణులు వచ్చి స్థలాన్ని పరిశీలించి ఎంపిక జరిగిందన్నారు. సంబంధిత ట్రాఫిక్ పోలీసు, ఇతర శాఖల నుంచి కావలసిన ఎన్ఓసి,అన్ని అనుమతులు వచ్చాయి కానీ దురదృష్టవశాత్తు ఆఖరి క్షణాల్లో ఒక కార్పొరేట్ ఆసుపత్రి వారి అక్రమ పార్కింగ్ కి ఆటంకం కలుగుతుందని అభ్యంతరం చెప్పడంతో ప్రజా ప్రతినిధి ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ పనులని ఉద్దేశపూర్వకంగానే పట్టించుకోలేదని ఆరోపించారు. ఎట్టకేలకు ఈ విషయమై కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లగా ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అధికారులతో మాట్లాడగా ఇంజనీరింగ్ విభాగ అధికారులు స్ట్రక్చర్ ఇంజనీర్స్ వచ్చి కొలతలు తీసుకున్నారని తెలిపారు. తమకు ఓటు వేసిన ప్రజల సౌకర్యార్థం వారి ప్రాణ రక్షణ దృశ ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనుల్లో ఎలాంటి ఆటంకాలు కలుగజేయకుండా త్వరగా బ్రిడ్జ్ ఏర్పాటు చేయడానికి సహాయ సహకారాలు అందించాలని స్థానిక ప్రజాప్రతినిధులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నరేందర్ రెడ్డి, షకిల్ పాషా, మహ్మద్ హుస్సేన్, వెంకట్రావు, నరసింహ, దారుపల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# జీవన్ జ్యోతి హైస్కూల్‌లో దోమలపై అవగాహన

### ■ దోమల నివారణ చర్యలకు మార్గదర్శకాలను అందజేసిన ఎంటమాలజీ సూపర్వైజర్ డి. నరసింహులు





**కూకట్‌పల్లి, జూన్ 27, (నవభూమి ప్రతినిధి) :** వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని దోమల వ్యాప్తి నివారణ చర్యల్లో భాగంగా, సర్కిల్ కూకట్‌పల్లి డిప్యూటీ కమిషనర్ ఆదేశాలతో కూకట్‌పల్లి జోన్ సీనియర్ ఎంటమాలజిస్ట్ సూచనల మేరకు ఈరోజు డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంటమాలజీ సూపర్వైజర్ డి. నరసింహులు సిబ్బందితో కలిసి ఆల్విన్ కాలనీ పరిధిలోని జీవన్ జ్యోతి హైస్కూల్‌లో దోమ కాటు ద్వారా వచ్చే డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులపై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు దోమల నివారణ చర్యలు, శుభ్రత పాటించాల్సిన మార్గదర్శకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, టీచర్లు పాల్గొని సహకరించారు. ప్రతి శుక్రవారం జరిగే ఈ డ్రైడే ఫ్రైడే కార్యక్రమం ద్వారా ప్రజల్లో ఆరోగ్య చైతన్యం కల్గించాలని అధికారులు తెలిపారు.

# నేడు పీజేఆర్ ఫ్లైఓవర్ ప్రారంభం

## సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం

## పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి ప్రతినిధి-నవభూమి, జూన్ 27: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జరగనున్న పీజేఆర్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కోరారు. శనివారం మధ్యాహ్నం 3:00 గంటలకు సీఎం ప్రారంభిస్తారని తెలిపారు. గచ్చిబౌలి ఔటర్ రింగ్ రోడ్డు జంక్షన్ నుండి శిల్ప లేఔట్ స్టేజ్-2, కొండాపూర్ వైపు రూ.446.13 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన 6 లేన్ల బై డైరెక్షనల్ ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తయిందని తెలిపారు. మొత్తం 830 మీటర్ల పొడవు, 24 మీటర్ల వెడల్పు, 23 పియర్లతో 24 నెలల్లో సెకండ్ లెవల్ ఫ్లై ఓవర్ నిర్మాణం 24 నెలల్లో పూర్తయింది. ఈ ఫ్లైఓవర్ కు సీఎల్పీ మాజీ నాయకులు పి.జనార్దన్ రెడ్డి పేరును ప్రతిపాదించడం గొప్ప విషయమని, పీజేఆర్ ఫ్లైఓవర్ గా నామకరణం చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, పాత్రికేయులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పీఏసీ చైర్మన్ గాంధీ విజ్ఞప్తి చేశారు.

# ఫీజుల పెంపును ఖండించిన విద్యార్థులు

- సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతించిన స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం
- ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ పంపిన విద్యార్థి సంఘం
- అధిక ఫీజులతో పేద, బలహీన వర్గాల విద్యార్థులు చదువు కొనసాగించలేక పోతున్నారు
- తప్పుడు ధ్రువ పత్రాలతో అనుమతులు పొందిన కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి



**కూకట్ పల్లి, జూన్ 27, (నవభూమి ప్రతినిధి) :** ఇంజనీరింగ్ కళాశాల ఫీజుల పెంపు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న కఠిన నిర్ణయాన్ని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం స్వాగతించింది. ఫీజుల పెంపుకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వం అనుమతి ఇవ్వబోదని సీఎం స్పష్టంగా ప్రకటించిన నేపథ్యంలో శుక్రవారం జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జెఎన్‌టీయూహెచ్) ప్రాంగణంలో ఫోరమ్ ఆధ్వర్యంలో ఓ సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో వారు ముఖ్యమంత్రికి బహిరంగ లేఖను పంపారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు జవ్వాజి దిలీప్, రాహుల్ నాయక్ మాట్లాడుతూ...ఇప్పటికే రాష్ట్రంలో ఇంజనీరింగ్ విద్య సామాన్యులకందని స్థాయికి చేరిందన్నారు. అధిక ఫీజుల వల్ల పేద, బలహీన వర్గాల గ్రామీణ విద్యార్థులు దీన్ని కొనసాగించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

అందులో, ఇంజనీరింగ్ కళాశాలలకు అనుమతులు ఇచ్చే విశ్వవిద్యాలయాలు మళ్లీ తనిఖీలు జరపాలని, నిజనిర్ధారణ కమిటీల నివేదికలను పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలని డిమాండ్ చేశారు. అలాగే తప్పుడు ధ్రువ పత్రాలతో అనుమతులు పొందిన కళాశాలలపై కఠిన చర్యలు తీసుకుని, వారి అనుమతులను రద్దు చేయాలని కోరారు. కేవలం ప్రభుత్వ నిబంధనల మేరకు ఫీజులు అమలు చేస్తున్న కళాశాలలకే ఈఏపిసెట్ కౌన్సిలింగ్‌లో అవకాశం కల్పించాలన్న డిమాండ్‌ను విద్యార్థులు ఉంచారు. తాజాగా టీఏఎఫ్ఆర్సీకి ఇచ్చిన డాక్యుమెంట్లను గతంలో నిష్పాక్షికంగా సమర్పించిన నిజ నిర్ధారణ కమిటీల నివేదికలతో సరిపోల్చి పరిశీలించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి తానే కొన్ని కళాశాలలు తప్పుడు ధ్రువ పత్రాలు సమర్పించాయని ప్రకటించినందున, వాటిపై ఆకస్మిక తనిఖీలు జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు దుర్గాప్రసాద్, సాగర్ నాయక్, సాయికుమార్, చందు, సుజయ్, రంజిత్, ఉదయ్, విశాల్, ధనుంజయ్, ఆనంద్, హేమంత్ సిద్ధార్థ్, సంగెం సిరి, లక్ష్మి, హర్షిత, శ్రావ్య తదితరులు పాల్గొన్నారు

# "విద్యా తత్వం, విధానం, ఆచరణ" అవశ్యం: కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి










**హైదరాబాద్ 27 జూన్ (నవభూమి):** తేదీలు: జూన్ 27, 28, 29 - 2025

కార్యక్రమం: "విద్య: తత్వం, విధానం, ఆచరణ" అనే అంశంపై జాతీయ కోలోక్వియం

ఆయోజకులు: సెంటర్ ఫర్ సివిల్ సొసైటీ, న్యూ ఢిల్లీ

విద్యా తత్వం, విధానం, ఆచరణపై జాతీయ స్థాయి చర్చకు నాంది

సెంటర్ ఫర్ సివిల్ సొసైటీ, న్యూ ఢిల్లీ - విద్య, పారదర్శక పాలన ప్రజాస్వామ్య విలువల కోసం పోరాటం చేస్తున్న ప్రముఖ సంస్థ %- ఆధ్వర్యంలో "విద్య: తత్వం, విధానం, ఆచరణ" అనే అంశంపై మూడు రోజుల జాతీయ కోలోక్వియం జూన్ 27 నుండి 29 వరకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ పాలసీ, హౌజ్ ఖాస్, న్యూ ఢిల్లీలో ప్రారంభమైంది.

ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, కాశ్మీర్, ఢిల్లీ, రాజస్థాన్, హర్యానా తదితర రాష్ట్రాల నుంచి ప్రముఖ విద్యావేత్తలు, పాఠశాలల అధిపతులు, విద్యా శాస్త్రజ్ఞులు పాల్గొన్నారు.

సెంటర్ ఫర్ సివిల్ సొసైటీ సీఈఓ డా. అమిత్ చంద్ర ః పాలసీ నిపుణులు శ్రీ కుమార్ ఆనంద్ ఈ సెషన్లను సమర్థంగా మోడరేట్ చేశారు.

మొదటి రోజు ముఖ్యాంశాలు - 27 జూన్ 2025

బాలల హక్కులు రాజకీయ తత్వశాస్త్రం

ఈ సెషన్‌లో చారిత్రకంగా బాలల హక్కులకు జరిగిన అన్యాయం, తల్లిదండ్రుల హక్కులు ప్రభుత్వ నియంత్రణపై తత్వచర్చలు చోటు చేసుకున్నాయి:

రోమన్ కాలంలో జరిగిన శిశు హత్యలు, శారీరక శిక్షల చరిత్ర.

లాక్ మరియు కాంట్ - తల్లిదండ్రుల అధికారాన్ని పరిమితం చేయాలని, పిల్లలకు స్వాతంత్ర్యం ఇవ్వాలని వాదించారు.

హెగెల్ మరియు రూసో - విద్య ద్వారా పౌరులను నిర్మించడంలో ప్రభుత్వ పాత్రపై శక్తివంతమైన మద్దతు.

హర్బర్ట్ స్పెన్సర్ పిల్లలకు పూర్తి స్వాతంత్ర్యం ఇవ్వాలంటూ, తల్లిదండ్రుల జోక్యానికే వ్యతిరేకంగా గట్టి వాదన.

**2 పాఠ్య విధానం వికేంద్రీకరణ**

ఈ సెషన్‌లో ప్రస్తుత పాఠశాల విధానాలపై గట్టిగా విమర్శలు చేయబడ్డాయి. ముఖ్యంగా: జాన్ టేలర్ గాటో రచించిన '' లో చూపిన విధంగా -పాఠశాలలు సృష్టించే గందరగోళం, విధేయత, అనుసరణ పై విమర్శ. హాయెక్ సిద్ధాంతాలపై . గార్నెట్ విశ్లేషణ కేంద్రిత విద్యను వ్యతిరేకిస్తూ, స్వేచ్ఛా మార్కెట్ ఆధారిత విద్యా విధానాలకు మద్దతు. విద్యా వ్యవస్థలు శిక్షణ క్రమాలను విచ్ఛిన్నం చేస్తుండటంపై చర్చ. ముఖ్య అతిథులు పాల్గొన్న ప్రముఖులు: ఈ కోలోక్వియంలో దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖులు పాల్గొన్నారు. వారిలో: డా. కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి ప్రముఖ విద్యావేత్త, పర్యావరణ వేత్త, అధినేత, జాతీయ సలహాదారు. శ్రీసాదుల మధుసూదన్ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ సలహాదారు.

చైర్మన్, ప్రముఖ నాయకుడు.

తులసి ప్రసాద్ అపుస్మా ప్రసిడెంట్

రాష్ట్ర అధ్యక్షుడు. సతీష్

శ్రీ సుశీల్ ధంకర్, ఢిల్లీ. శ్రీ జి.ఎన్. వర్ కాశ్మీర్. అశోక్ కుమార్ ఠాకూర్,పంకజ్ , రాజస్థాన్.

మరియు దేశవ్యాప్తంగా ఉన్న పలు విద్యా ప్రతినిధులు.

భవిష్యత్ దిశ ఈ కోలోక్వియం ద్వారా విద్యలో గంభీరమైన తత్వ చర్చలకు, సారవంతమైన విధాన సూచనలకు దారితీసే ప్రయత్నం చేయబడింది. విద్యను మరింత వ్యక్తిగత, ప్రాజ్ఞాత్మక, వికేంద్రీకృత దిశలో తీసుకెళ్లే మార్గాలు ఈ కార్యక్రమంలో చర్చించబడ్డాయి.

# పరిసరాల పరిశుభ్రత తప్పని సరి: కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ - జూన్ 27: నవభూమి (ప్రతినిధి)** సుభాష్ నగర్ డివిజన్లోని పలు కాలనీల్లో పర్యటిస్తూ పారిశుద్ధ్య జవాన్ జిలాని గారితో మరియు రాజీవ్ గృహకల్ప ఎస్ఎఫ్ఐ స్వామి దాస్ , సాయిబాబా నగర్ సూరారం కాలనీ ఎస్ఎఫ్ఐ శ్రీనివాస్ గార్లతో డివిజన్ లోని ప్రతి రోడ్డులో చెత్తాచెదరం లేకుండా అన్ని శుభ్రంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత మీది, మాది, అందరిదీ ప్రతి గల్లీ శుభ్రంగా ఉండుటకు వారితో చర్చించడం జరిగినది

